


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

## కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 5 డిసెంబర్ 2025 | 12 పేజీలు


# ఉస్మానియా నుంచి ఎగిసిన కెరటం మేడిపల్లి



- విద్యార్థి నేత నుంచి కరీంనగర్ డిసిసి అధ్యక్షుడిగా..
- తెలంగాణ ఉద్యమంలోనూ విద్యార్థి నేతగా కీలకపాత్ర..
- అంచలంచేలుగా ఎదిగి.. ప్రజల విశ్వాసం చురగొని..
- చొప్పదండి అభివృద్ధిలో తనదైన ముద్ర..
- మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దేందుకు కృషి..
- చొప్పదండి ఎమ్మెల్యే నూతన డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం ప్రస్థానం ఇది
- నేడు డిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించనున్న మేడిపల్లి
- హాజరుకానున్న ముగ్గురు మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఎమ్మెల్యేలు, ముఖ్యులు



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

ఉస్మానియా యూనివర్సిటీ నుంచి ఎగిసిన కెరటం.. విద్యార్థి దశ నుంచి రాజకీయాల్లో అంచలంచలుగా ఎదిగారు. తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి సంఘం నేతగా కీలకపాత్ర పోషించారు. స్వరాష్ట్ర సాధనలో ఉద్యమాన్ని తారస్థాయికి తీసుకెళ్లిన వారిలో ఆయన ఒకరు. ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి సంఘం నేతగా రాజకీయాల్లో ప్రవేశించారు. అసెంబ్లీ లోకి అడుగుపెట్టిన ఏకైక విద్యార్థి నాయకుడు. చొప్పదండి ప్రజల విశ్వాసాన్ని చురగొన్నారు. తన జీవిత లక్ష్యాన్ని సాధించారు ఎమ్మెల్యేగా విజయం సాధించారు. విద్యార్థి స్థాయి నుంచి మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికై..డిసిసి అధ్యక్ష పదవినీ అధిరోహించారు. కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఇటీవల నియమితులయ్యారు. ఎమ్మెల్యేగా చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో తీర్చిదిద్దేందుకు అహర్నిశలు పాటుపడుతున్నారు. విద్య వైద్య రంగంలో ముందు ఉంచుతున్నారు. చొప్పదండినీ ఎడ్యుకేషనల్ హబ్ గా మార్చే దిశగా ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గ అభివృద్ధిలో తనదైన ముద్ర వేసుకున్నారు. ప్రజల హృదయాల్లో సుస్థిరస్థానం సంపాదించుకున్నారు. ఆయనే చొప్పదండి ఎమ్మెల్యే కరీంనగర్ నూతన డిసిసి అధ్యక్షుడు మేడిపల్లి సత్యం.. డిసిసి అధ్యక్షుడిగా నియమితులైన మేడిపల్లి సత్యం కరీంనగర్ డిసిసి కార్యాలయంలో శుక్రవారం నాలుగు గంటలకు పదవి బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లా నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న ముగ్గురు మంత్రులు దుద్దిల్ల శ్రీధర్ బాబు పొన్నం ప్రభాకర్ అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ తో పాటు ఎమ్మెల్యేలు ముఖ్య నేతలు హాజరవుతున్నారు. వారి సమక్షంలో మేడిపల్లి సత్యం డిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టనున్నారు.

2లో



# బాబ్బాబు.... ఈసారి ఊకోరాదే...!!

- పోటీదారులకు బుజ్జగింపు...
- గెలుపు కోసం యత్నాలు

**సూర్య, హుజురాబాద్**

" బాబ్బాబు.... ఈసారి జర ఊరుకోరాదే.... నువ్వు ఊరుకుంటే... నేను గెలుసుదు... ఈజీగా అయితదే...," " ఎంత ఖర్చైనా.... నేను పెట్టుకుంటా.... నీ దగ్గర అంత డబ్బులు లేవు కదా... ఈసారి నాకు వదిలిపెట్టు.... నిన్ను మర్చిపోను." "ఎలాగైనా మనోడే గెలవాలి... అవతలి వాళ్లను బుజ్జగించో.... బతిలాడో.... పోటీ నుండి విరమింప చేస్తాను..." ఎన్నికలు జరిగే గ్రామాల్లో ఇలాంటి ముచ్చట్లే వినిపిస్తున్నాయి. గ్రామపంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల కోసం జరుగుతున్న ఎన్నికల్లో పోటీదారుల మధ్య కొన్ని చోట్ల నువ్వా...నేనా అనే పరిస్థితి ఉండగా మరికొన్ని ప్రాంతాల్లో పోటీ చేసే వాళ్ల కోసం వెతుకులాడాల్సిన పరిస్థితి ఉంది. నామినేషన్ల గడవు మరో రోజు ఉండడంతో ఇప్పటికే నామినేషన్లు వేసిన వారు తమకు పోటీగా నామినేషన్లు ఎవరు వేస్తున్నారు. నామినేషన్ వేసిన వ్యక్తి తమకు నిజమైన (మిగతా 2లో)

# నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికల నిర్వహణ

- రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ.రాణి కుముదిని
- పంచాయతీ ఎన్నికల నిర్వహణపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

జిల్లాలలో పంచాయతీ ఎన్నికలను నిబంధన ప్రకారం నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని అన్నారు. పంచాయతీ ఎన్నికల నిర్వహణపై రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ ఐ. రాణి కుముదిని జిల్లా కలెక్టర్లతో గురువారం (మిగతా 2లో)






# గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రత

- కరీంనగర్ సీపీ గౌష్ ఆలం
- నామినేషన్ కేంద్రాలు, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్ల పరిశీలన



**సూర్య కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లాలో మూడు దశల్లో జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీసు కమిషనర్ (సీపీ) గౌష్ ఆలం పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా, మూడవ విడత నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద మరియు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద ఏర్పాట్లను సీపీ గురువారంనాడు స్వయంగా పర్యవేక్షించారు. మూడవ విడత ఎన్నికలు జరగనున్న వీణవంక, జమ్మికుంట, హుజురాబాద్, ఇల్లందుకుంట, సైదాపూర్ మండలాల్లో నిన్నటి నుండి ప్రారంభమైన నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు (మిగతా 2లో)

# ఉస్మానియా నుంచి ఎగిసిన కెరటం మేడిపల్లి..

సూర్య, కరీంనగర్ ప్రతినిధి

**- మేడిపల్లి సత్యం నేపథ్యం..**

మేడిపల్లి సత్యం 1980లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట్ మండలం, కోరుట్లపేట గ్రామంలో జన్మించాడు. పదవ తరగతి వరకు బొప్పాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో, 1999లో కామారెడ్డిలోని జి.వి.ఎస్.జూనియర్ కాలేజీ నుండి ఇంటర్మీడియట్, 2002లో డా.బి.ఆర్.అంబేద్కర్ విశ్వవిద్యాలయం నుండి బీఏ, ఉస్మానియా యూనివర్సిటీ నుండి 2005లో ఎం.ఏ.(పొలిటికల్ సైన్స్) 2012లో పొలిటికల్ సైన్స్ విభాగంలో పీహెచ్‌డీ పూర్తి చేశాడు.

**- విద్యార్థి సంఘం నేతగా రాజకీయ ప్రస్థానం..**

మేడిపల్లి సత్యం విద్యార్థి దశ నుండే రాజకీయాల పట్ల ఆసక్తి చూపారు. తెలంగాణ ఉద్యమంలో కీలకంగా పనిచేశారు. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి నేతగా కీలకంగా వ్యవహరించారు. విద్యార్థులందరినీ సమీకరించి పెద్ద ఎత్తున స్వరాష్ట్ర సాధన కోసం పోరాటం చేశారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా రాజకీయాల్లోకి వచ్చి పార్టీలో వివిధ హోదాల్లో పని చేశారు. ఆ తరువాత తెలుగుదేశం పార్టీలో చేరి 2014లో తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత జరిగిన 2014లో తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో చొప్పదండి నియోజకవర్గం నుండి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి మూడో స్థానంలో నిలిచాడు. 2017లో రేవంత్ రెడ్డితో కలిసి టీడీపీని వీడి కాంగ్రెస్ పార్టీలో చేరారు. 2018లో కాంగ్రెస్ పార్టీ పార్టీ అధికార ప్రతినిధిగా నియమితులయ్యారు. ముందు నుంచి విద్యార్థి సంఘం నేతగా కాంగ్రెస్ పార్టీలోనే పనిచేశారు. టిడిపి నుంచి తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యేగా గెలుపొందడం విశేషం.

మేడిపల్లి 2018లో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో చొప్పదండి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి టీఆర్ఎస్ అభ్యర్థి సుంకే రవిశంకర్ చేతిలో ఓడిపోయాడు. అతను 2023లో జరిగిన తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో చొప్పదండి నియోజకవర్గం నుండి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి తన సమీప ప్రత్యర్థి బీఆర్ఎస్ అభ్యర్థి సుంకే రవిశంకర్‌పై 37,439 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. తొలిసారి ఎమ్మెల్యేగా అసెంబ్లీకి ఎన్నికై 2023 డిసెంబర్ 9న శాసనసభ్యుడిగా ప్రమాణస్వీకారం చేశారు.

మేడిపల్లి సత్యం 2025 నవంబర్ 22న కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా నియమితులయ్యాడు.

**సత్యం చేపట్టిన వివిధ పదవులు..**

2004 - 2006 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎన్ఎస్‌యూఐ ప్రధాన కార్యదర్శి

2006 - 2007 వరకు ఉస్మానియా యూనివర్సిటీ ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు

2006 - 2007 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఎన్ఎస్‌యూఐ సమన్వయకర్త

2012లో కరీంనగర్ లోక్‌సభ యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో పోటీ చేసి ప్రధాన కార్యదర్శిగా ఎన్నికయ్యారు.

మేడిపల్లి సత్యం ఉస్మానియా యూనివర్సిటీ నుండి రాజకీయాల్లోకి వచ్చి ఎమ్మెల్యేగా గెలిచి ఉస్మానియా యూనివర్సిటీ నుండి అసెంబ్లీలోకి అడుగుపెట్టిన ఏకైక విద్యార్థి నాయకుడు.

**చొప్పదండి అభివృద్ధిలో తనదైన ముద్ర..**

చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధిలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం తనదైన ముద్ర వేసుకుంటున్నారు. విద్య వైద్య పరంగా నియోజకవర్గం ముందుండేలా ప్రత్యేక కృషి చేస్తున్నారు. ఇటీవల గంగాధర మండల కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంజూరు చేయించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క మంత్రులు శ్రీధర్ పొన్నం ప్రభాకర్ లక్ష్మణకుమార్ సహకారంతో డిగ్రీ కళాశాల మంజూరు చేయించారు. విద్యార్థులు ఎన్నో ఏండ్ల నుంచి పడుతున్న ఇబ్బందులను గుర్తించి కళాశాలను సాధించారు. విద్యా విప్లవానికి నాందిగా రుక్మాపూర్‌లో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్‌కు ఎమ్మెల్యే సత్యం ఇటీవల శంకుస్థాపన చేశారు. ఈ ఆధునిక విద్యా సంస్థను 200 కోట్ల వ్యయంతో అంతర్జాతీయ ప్రమాణాల సదుపాయాలతో నిర్మించనున్నారు. ఈ పాఠశాలతో గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థులకు ప్రపంచస్థాయి విద్య అందుబాటులోకి వస్తుంది. చొప్పదండి నియోజకవర్గాన్ని విద్యా హబ్‌గా అభివృద్ధి చేయడమే తన లక్ష్యం అని ఎమ్మెల్యే పేర్కొంటున్నారు.

**మేడిపల్లి కృషితో**

**20 ఏళ్ల నిరీక్షణకు తెర..**

ఎమ్మెల్యే మేడిపల్లి కృషితో నారాయణపూర్ రిజర్వాయర్ పరిధిలోని భూ నిర్వాసితులకు ఎట్టకేలకు పరిహారం విడుదలైంది. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కృషితో 20 ఏండ్ల నిరీక్షణకు తెరపడింది. శ్రీపాద సాగర్ ఎల్లంపల్లి ప్రాజెక్టు స్టేజ్2 లో భాగంగా గంగాధర మండలంలో చేపట్టిన నారాయణపూర్ రిజర్వాయర్, కెనాల్ ముంపు భూములకు రూ.23.50 కోట్ల పరిహారాన్ని సర్కారు ఇటీవల విడుదల చేసింది. దీంతో నిర్వాసితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో నియోజకవర్గ అప్పటి కాంగ్రెస్ ఇన్చార్జి మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో పలుమార్లు రైతులు ఆందోళనలకు దిగారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే భూనిర్వాసితులకు పరిహారం అందేలా చూస్తానని ఆయన ఎన్నికల సందర్భంగా హామీ ఇచ్చారు. అన్నట్లుగానే కాంగ్రెస్ అధికారంలోకి రాగానే నారాయణపూర్ నిర్వాసితుల కష్టాలను సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఏడాది జనవరి 22న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిని నారాయణపూర్ కు తీసుకువచ్చారు. రూ.70 కోట్లు విడుదల చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ మేరకు ప్రభుత్వం మొదటి దఫాలో రూ.23.50 కోట్లు రిలీజ్ చేసింది. దీంతో రైతులు 20 ఏళ్ల నుంచి పడుతున్న కష్టాలకు తెరపడింది. దీంతో ఎమ్మెల్యే పై రైతుల్లో అభిమానం మరింత ఎక్కువైంది. దీంతోపాటు నియోజకవర్గ ప్రజలకు వైద్య పరంగాను అన్నివేళల్లో ఎమ్మెల్యే సాయం అందిస్తున్నారు. నిరుపేదలకు వ్యక్తిగతంగా విద్య వైద్య పరంగా ఆదుకుంటున్నారు. ఎల్ఓసిలు సిఎంఆర్ఎఫ్ పథకాల నుంచి పేద ప్రజలను వైద్య పరంగా ఆదుకుంటున్నారు. నియోజకవర్గ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి పెద్ద ఎత్తున నిధులు సాధిస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రుల వద్దకు వెళ్లి వివిధ పనులకు సంబంధించిన నిధులు రాబడుతున్నారు. పెండింగ్ ప్రాజెక్టులు పనులకు సంబంధించిన నిర్మాణాలపై ప్రత్యేక దృష్టి పెట్టారు ఎమ్మెల్యే. ప్రజలకు ఎక్కడా ఏ కష్టం వచ్చినా ముందుండి వాటినీ తీర్చుతున్నారు. ప్రస్తుతం డిసిసి అధ్యక్షుడిగా నియమితులైన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీకి మరింత జీవసత్వాలు వస్తాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతమవుతుందనే అభిప్రాయం వ్యక్తం అవుతుంది. యువకుడు విద్యావంతుడు యువనేత మేడిపల్లి సత్యం డిసిసి అధ్యక్ష పదవితో జిల్లాలో నూతన ఉత్సాహం నెలకొంది.



## బాబ్బాబు.... ఈసారి ఊకోరాదే...!!

(మొదటి పేజీ తరువాయి)

పోటీదారుడా.... అతని వల్ల తమ గెలుపుకు ఎలాంటి ప్రభావం ఉంటుంది అనే అంశాలను పరిగణలోకి తీసుకుం టున్నారు. నామినేషన్ వేసిన వాళ్లలో గట్టి పోటీదారుడు ఉంటే ఎలాగైనా అతడిని పోటీ నుండి విరమింప చేయా లని కొంత మంది ప్రయత్నిస్తుండగా, మరి కొంత మంది నేరుగా పోటీదారుల వద్దకు వెళ్లి బతిలాడో... బుజ్జగించి ..... నాకు ఇది జీవన్మరణ సమస్య.... ఈ ఒక్కసారి నాకు అవకాశం ఇవ్వు.... ఎంపిటిసి ఎన్నికల్లో నిన్ను గెలిపించే బాధ్యత నేనే తీసుకుంటా అని ప్రమాణాలు చేస్తున్నారు. మరికొన్ని గ్రామాల్లో ఓడిపోయిన సరే నేను మాత్రం పోటీ నుంచి విరమించను అని కొంత మంది మంకు పట్టు పడుతున్నారు. అలాంటి వ్యక్తికి ఆ కుల పెద్ద మనిషో... ఇతర పెద్ద మనుషులో చెప్పినా కూడా ససేమిరా అంటున్నాడు. ఓట్లు చీలిపోతాయి... నీ పట్టుదల వల్ల ఎదుటి వ్యక్తి గెలుస్తాడు అని చెప్పినప్పటికి మంకు వీడడం లేదు. నువ్వు ఇప్పటి వరకు పెట్టిన ఖర్చు ఇప్పిస్తాము... మరోసారి అవకాశం వస్తే మేమే ఉండి నిన్ను గెలిపిస్తామని మరికొందరికి నచ్చ చెప్తున్నారు. ఇలా పోటీదారులు, పోటీదారులకు మద్దతు ఇస్తున్న పెద్ద మనుషులు బిజీ బిజీగా ఉంటున్నారు. ఏది ఏమైనా నామినేషన్ల గడువు ఒక్కరోజే ఉండడంతో గ్రామాల్లో ఎక్కడ చూసినా ప్రజలు చర్చోపచర్చలు చేస్తూ కనబడుతున్నారు.

## నిబంధనల ప్రకారం పంచాయతీ ఎన్నికల నిర్వహణ

(మొదటి పేజీ తరువాయి)

వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.కరీంనగర్ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, జనరల్ అబ్జర్వర్ వెంకటేశ్వర్లుతో కలిసి పాల్గొన్నారు.పంచాయతీ ఎన్నికల ఫలితాల ప్రకటన నియమాలు, ఏకగ్రీవ స్థానాలలో ఉపసర్పంచ్ ఎన్నిక, పోస్టల్ బ్యాలెట్ ఏర్పాటు, నామినేషన్ల పై వచ్చే ఫిర్యాదులు, తదితర అంశాల పట్ల ఎన్నికల కమిషనర్ రివ్యూ నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఎన్నికల సంఘం కమిషనర్ రాణి కుముదిని మాట్లాడుతూ వార్డు సభ్యులంతా ఏకగ్రీవంగా ఎన్నికైన గ్రామాలలో ఉప సర్పంచ్ నియామకం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని అన్నారు.ఏకగ్రీవంగా ఎంపికైన గ్రామ సర్పంచ్ పోస్టులకు ఫారం 10 ప్రకారం ఫలితాల ప్రకటన చేపట్టాలని అన్నారు.నామినేషన్ల ప్రక్రియ ముగిసిన తర్వాత సంబంధిత గ్రామాలలో స్టేజ్ 2 రిటర్నింగ్ అధికారుల నియామకం పూర్తి చేయాలని అన్నారు. నామినేషన్ల ప్రక్రియ చివరి దశకు చేరుకున్నందున సంబంధిత రిపోర్టులు టి- పోల్ నందు పెండింగ్ లేకుండా నమోదు చేయాలని అన్నారు. ప్రతి గ్రామ పంచాయతీకి సంబంధించి వచ్చిన నామినేషన్ లలో వాలీడ్ నామినేషన్ వివరాలు అప్ డేట్ చేయాలని అన్నారు.పోస్టల్ బ్యాలెట్ కోసం వచ్చిన ప్రతి దరఖాస్తు పరిశీలించి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించాలని, ప్రతి మండలంలో పోస్టల్ బ్యాలెట్ ఫెసిలిటేషన్ సెంటర్ ఏర్పాటు చేయాలని అన్నారు. బ్యాలెట్ పేపర్ నిబంధనల ప్రకారం ముద్రించాలని అన్నారు.ఎన్నికల ప్రచార సమయంలో ఎటువంటి ఎన్నికల ప్రవర్తన నియమావళి ఉల్లంఘనలు జరుగకుండా పక్కా నిఘా ఏర్పాటు చేయాలని అన్నారు. లా అండ్ ఆర్డర్ అదనపు డిజిపి మహేష్ భగవత్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికల సందర్భంగా నిర్వహించే తనిఖీలలో అక్రమంగా నగదు, మద్యం, ఆభరణాలను ఓటర్లను ప్రలోభ పెట్టేందుకు తరలించే పక్షంలో నిబంధనల ప్రకారం సీజ్ చేయాలని అన్నారు. పోలింగ్ నాడు సరిహద్దు ప్రాంతాల్లో అంతరాష్ట్ర చెక్ పోస్ట్ ఏర్పాటు చేయాలని సూచించారు.ధాన్యం కొనుగోలు సీజన్ నడుస్తున్నందున రైతుల వద్ద నుంచి ఆధారాలు పరిశీలించాలని , పంట డబ్బులకు ఆధారాలు ఉంటే సీజ్ చేయవద్దని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, జడ్పీ సీఈఓ శ్రీనివాస్, జిల్లా పంచాయతీ అధికారి జగదీశ్వర్, ఇతర నోడల్ అధికారులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రత

(మొదటి పేజీ తరువాయి)

జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు సీపీ గౌష్ ఆలం తెలిపారు. నామినేషన్ల దాఖలు ప్రక్రియ ప్రశాంతంగా సాగేందుకు ఏర్పాట్లను ఆయన తనిఖీ చేశారు.?ఎన్నికలు సజావుగా సాగేందుకు వీలుగా, సీపీ పలు సమస్యాత్మక (Trouble Spots) పోలింగ్ కేంద్రాలను సందర్శించారు. వీణవంక మండలంలోని చల్లూరు, మామిడాలపల్లిటీ జమ్మికుంట పరిధిలోని జగ్గయ్యపేట, వల్బాపూర్‌టీ ఇల్లందకుంట మండలంలోని నాగంపేట, టేకుర్తిటీ హుజూరాబాద్ మండలంలోని పెద్దపాపయ్యపల్లి, చిన్నపాపయ్యపల్లి వంటి పలు గ్రామాల పోలింగ్ కేంద్రాలను ఆయన పరిశీలించారు. పోలింగ్ రోజు ఈ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలను మోహరించి, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేవారిపై కఠిన చర్యలు: ఎన్నికల నేపథ్యంలో పలువురు రౌడీషీటర్ల ఇళ్లకు స్వయంగా వెళ్లి సీపీ గౌష్ ఆలం హెచ్చరించారు. ఎన్నికల్లో ఎటువంటి శాంతిభద్రతలకు విఘాతం కలిగించకూడదని, సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నియమావళి (Model Code of Conduct) అమల్లోకి వచ్చినందున, గతంలో నేర చరిత్ర ఉన్న ఎన్నికల నేరస్థులను బైండోవర్ చేస్తున్నట్లు సీపీ తెలిపారు.?పోలింగ్ కేంద్రాల పరిసరాలు కవర్ అయ్యేలా సీసీ కెమెరాల ఏర్పాటు చేయాలని అధికారులకు సీపీ సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తూ, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ పర్యవేక్షణలో హుజూరాబాద్ ఏసీపీ మాధవి, ఇన్స్పెక్టర్లు లక్ష్మీనారాయణ, కరుణాకర్, రామకృష్ణ, ఎస్సైలు ఆవుల తిరుపతి, క్రాంతికుమార్ లతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

శుక్రవారం 5 డిసెంబర్ 2025 3


# పిక్కలు పీకుతున్న కుక్కలు

**- వీదుల్లో, వాహనదారులను వెంటాడి కరుస్తున్న వైనం - కుక్కల సంతతి నివారణపై పట్టింపు కరువు**

**సూర్య గంభీరావుపేట**

రోజురోజుకు పెరిగిపోతున్న కుక్కల బెడదతో జనం హడలిపోతున్నారు. బాబోయ్ కుక్కలంటూ అటువైపు వెళ్లాలంటే వాహనదారులు సైతం భయపడిపోతున్నారు. మండల కేంద్రంతో పాటు గ్రామాలలో వీధుల్లో గుంపులు గుంపులుగా సంచరిస్తున్నాయి. ప్రధాన రహదారులు వీధుల్లో కుక్కలు గుంపులు గుంపులుగా సంచరిస్తూ రోడ్ల పక్కన నడుచుకుంటూ వెళుతున్న వారిపై దాడులు చేస్తున్నాయి. అలాగే ఇలా ముందు ఆడుకుం



టున్న చిన్నపిల్లలపై దాడులు ఎక్కువయ్యాయి. ద్విచక్ర వాహనదారులను వెంటాడి కరుస్తున్నాయి. గ్రామ సమీపంలో వస్తున్న జింకలు నేమల్లపై కూడా వీధి కుక్కలు గుంపులుగా దాడి చేస్తుండడంతో మృత్యువాత పడుతున్నాయి. గొర్రెలు పశువులపై దాడి చేసి చంపుతున్నాయి. కుక్కల నియంత్రణ కోసం చర్యలు కరువయ్యాయి. కనీసం వాటి సంతతి నివారణ చర్యలు కూడా చేపట్టడం లేదు. సంబంధిత అధికారులు స్పందించి కుక్కల బెడద నుంచి రక్షించేందుకు చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## 45వ దత్త జయంతి ఉత్సవాలు

**- రెండవ రోజు సత్య దత్తవ్రతాలు ఘనంగా నిర్వహించిన భక్తులు**

**సూర్య బోయినపల్లి**



మండలం వరద వెల్లిలోని శ్రీదత్తాత్రేయ ఆలయంలో 45వ దత్త జయంతి ఉత్సవాలు రెండవ రోజు ఘనంగా జరిగాయి. పౌర్ణమి పురస్కరించుకొని భక్తులు బారి సంఖ్యలో తరలి రాగా బోటులో వెళ్ళి దర్శనం చేసుకునే వరకు దాదాపు రెండు గంటల నుండి మూడు గంటల సమయం పట్టింది. రద్దీని దృష్టిలో ఉంచుకొని ఎస్సై రమాకాంత్ బందోబస్తు ఏర్పాటు చేసి ఎలాంటి సంఘటనలు జరగకుండా చూశారు. వేములవాడ రూరల్ సీఐ శ్రీనివాస్, ఎస్ఐ రమాకాంత్‌ను దగ్గర ఉండి పరిస్థితి ఎప్పటికప్పుడు సమక్షించి ఇలాంటి ఇబ్బందులు కలవకుండా బోటులో వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వం టూరిజం శాఖ ఆధ్వర్యంలో 5 బోట్లను ఏర్పాటు చేయగా భక్తులు సంతృప్తి వ్యక్తం చేశారు. భక్తులు బోట్లో ప్రయాణిస్తూ సెల్ఫీలు తీసుకుంటూ ఆహ్లాదకరమైన వాతావరణంలో ఆలయానికి చేరుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. వేములవాడ ఇన్చార్జ్ డి.ఎస్.పి నాగేంద్ర చారి దత్తాత్రేయను దర్శించుకున్నారు. గుట్ట కింద సత్య దత్త వ్రతాలు నిర్వహించగా అధిక సంఖ్యలో దంపతులు పాల్గొని సత్య దత్త వ్రతాలు చేశారు. అధిక సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ట్రాఫిక్ దతాత్రేయ ఆలయ ప్రాంతం గుట్ట కింద ప్రాంతం భక్తులతో కిట కిటలాడింది. సందర్భంగా భక్తులు మాట్లాడుతూ టూరిజం శాఖ ఐదు బోటులు ఏర్పాటు చేయడంతో దర్శన భాగ్యం కలిగినట్లు తెలిపారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు "గాలిపల్లి హైస్కూల్ విద్యార్థులు"ఎంపిక

**సూర్య, ఇల్లంతకుంట**



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటిలకు మండలంలోని గాలిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి 51వ, తెలంగాణ రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు ఎంపకైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేకల పావని, ఫిజికల డైరెక్టర్ సాన బాబు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బాలుర విభాగంలో 10 వ, తరగతి చదువుతున్న బుర్ర హర్షవర్ధన్ నవంబర్ 11న, జిల్లా కబడ్డీ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఈతరం యువజన సంఘం వారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గాలిపల్లిలో జిల్లా స్థాయి బాల బాలికల జూనియర్ కబడ్డీ పోటీలు నిర్వహించగా అత్యంత ప్రతిభ కనబర్చిన హర్షవర్ధన్ ఈ నెల 5 నుండి 7 వరకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో జరిగే బాలుర జూనియర్ రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీల్లో పాల్గొననున్నట్లు తెలిపారు.బాలికల విభాగంలో 9 వ, తరగతి చదువుతున్న ఎంద్ర సంజన, కేశవేని అన్విత రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికై ఈ నెలలోనే 2 నుండి 4 వరకు నల్గొండ జిల్లా నాగార్జున సాగర్‌లో పాల్గొన్న విషయం తెలిసిందే. ఎంపికైన విద్యార్థులను హెచ్.ఎం పావని, అమ్మ ఆదర్శ కమిటి చైర్పసన్ బట్టు పద్మ శ్రీనివాస్, ఈ తరం యువజన సంఘం సభ్యులు, ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులు అభినందించారు.

## మృతుడి భౌతిక కాయానికి ప్రభుత్వ విప్ శ్రీనివాస్ నివాళి

**సూర్య వేములవాడ**



వేములవాడ మార్కెట్ కమిటీ డైరెక్టర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఖమ్మం గణేష్ తాత ఖమ్మం వెంకటయ్య మరణించగా, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ గురువారం ఖమ్మం వెంకటయ్య భౌతికకాయానికి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతరం వారి అంతిమ యాత్రలో పాల్గొన్నారు.

## సర్పంచ్ అభ్యర్థిగా జాలపల్లి సౌందర్య మనోజ్ కుమార్ నామినేషన్

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండలం, అడవి పదిర గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా జాలపల్లి సౌందర్య మనోజ్ కుమార్ నామినేషన్ దాఖలు చేశారు. ఆమె తన చిన్నారి పాపతో కలిసి నామినేషన్ దాఖలు చేశారు. గ్రామంలో మార్పు తీసుకురావాలి. గ్రామ అభివృద్ధి కోసం కృషి చేయాలి.యువతకు ఒక్కసారి అవకాశం ఇవ్వాలని ఓటర్లను అభ్యర్థించారు.

## ఎంపీడీఓ చేతుల మీదిగా విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్ పంపిణి

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం రామన్నపేట ప్రాథమికొన్నత పాఠశాల విద్యార్థులకు టీషర్ట్స్, ప్యాంట్స్ ఐడి కార్డులు బెల్టులను మండల అభివృద్ధి అధికారి రాధా చేతుల మీదుగా అందించడం జరిగినది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మధుసూధన్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పుస్తకాలకే పరిమితం కాకుండా ఆటల్లో కూడా నైపుణ్యం చూపాలని శరీర ధారుడ్యాన్ని పెంపొందించుకొనుటకు ఆటలు ఎంతో మేలు చేస్తాయని అన్నారు. అన్ని అంశాల్లో ముందుంటేనే జీవితంలో ఎదగగలమని అన్నారు. అదేవిదంగా మా పాఠశాలకు ఇంకా మౌళిక వసతులు అవసరం ఉన్నాయి కాబట్టి వాటి కొసం గ్రామ యువత ముందుకు వచ్చి అవసరాలు తీర్చాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట సెక్రటరీ వి.ప్రభాకర్, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ ఆదిలక్ష్మ,పాఠశాల ఉపాధ్యాయులు బి.సరస్వతి, మూడపల్లి సిఆర్పి వినయ్ కుమార్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నామీనేషన్ కేంద్రాలను "అడిషనల్ ఎస్పీ" పరిశీలన

**సూర్య, ఇల్లంతకుంట**



రెండోవిడత స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో మండలంలోని ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన నామినేషన్ దాఖలు చేసిన కేంద్రాలను సిరిసిల్ల జిల్లా అడిషనల్ ఎస్పీ చంద్రయ్య గురువారం పరిశీలించారు. పెద్ద లింగాపూర్, ఇల్లంతకుంట, వంతడుపుల, గాలిపెల్లి, పొత్తూరు,నామినేషన్ కేంద్రాలను ఆయన సిబ్బందితో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా కేంద్రాలలో ఉన్న ఆర్వో, ఏఆర్ఓలతో మాట్లాడారు.వారి నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా, పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ ఫసియుద్దీన్, హెడ్ కానిస్టేబుల్ రాజేందర్, బ్లూ కోల్ట్ కానిస్టేబుల్ ఆర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం

**సూర్య తంగళ్లపల్లి**



తంగళ్ళపల్లి మండల కేంద్రంలోని నరసింహ స్వామి దేవస్థానంలో బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రముఖ జ్యోతిష్య వాస్తు ఆగమ శాస్త్ర పండితులు నమిలకొండ రమణ చారి స్వామి ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీ నరసింహస్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.అనంతరం



అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో శ్రీకాంత్ ఆచార్యులు, రామకృష్ణ ఆచార్యులు,ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో అదనపు కలెక్టర్ పరిశీలన

**సూర్య వేములవాడ**



వేములవాడ అర్బన్ మండలం అనుపురం, బోయిన పల్లి మండలం మానువాడ లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ గురువారం పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఏ గ్రేడ్ ధాన్యానికి క్వింటాలుకు రూ.2389,సాధారణ రకానికి రూ.2369గా నిర్ణయించిందని తెలిపారు. రైతులు తమ సమీపంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించి,మద్దతు ధర పొందాలని సూచించారు. తేమ శాతం వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో బోయినపల్లి తహసీల్దార్ నారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గురుస్వాములను సన్మానించిన మల్లారపు వినోద్ స్వామి

**సూర్య బోయినపల్లి**



కరీంనగర్ నుండి శబరి మల మహాపాద యాత్ర పూర్తిచేసుకుని తిరిగి వచ్చిన గురు స్వాములు డి. సంపత్ గురు స్వామి, గడప నాగరాజు గురుస్వామికి కరీంనగర్ అయ్యప్ప దేవాలయంలో స్వామీ బోయిన్పల్లి మండల మల్కాపూర్ గ్రామ అయ్యప్ప సంఘం అధ్యక్షుడు మల్లరపూ వినోద్ కుమార్ స్వామి సన్మానం చేయడం జరిగింది. ఇందులో కుల సంఘాల నాయకులు ఆనంద్, అయ్యప్ప స్వామి భక్తులు పాల్గొన్నారు.

# లేఅవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలి

### - బైపాస్ రోడ్డు వెడల్పుపై ప్రతిపక్ష నాయకుల అసత్య ప్రచారం

### - ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**

జగిత్యాల పట్టణ కొత్త బస్టాండ్ నుండి నర్సింగ్ కళాశాల రోడ్డులో 1 కోటి రూపాయల వ్యయంతో డ్రైనేజీ, 20వ వార్డులో 20 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం. సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ యావర్ రోడ్డులో ప్రభుత్వ స్థలంలో 900 మీటర్ల మేర భవిష్యత్ తరాల కోసం అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. పట్టణం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రితో కలిసి పనిచేస్తున్న అన్నారు.పర్యావరణ పరిరక్షణ కోసం ప్లాస్టిక్ వాడకం తగ్గించాలనీ,పట్టణ అభివృద్ధిలో ప్రజలు అధికారుల ఆపాత్ర కీలకం అన్నారు. మార్కండేయ నగర్‌కు అనుసంధానంగా యావర్ రోడ్డులో డ్రైనేజీ నిర్మాణం కోసం కృషి చేస్తా నన్నారు. జగిత్యాల తిప్పన్న పెట



బ్లాక్ స్పాట్ రోడ్డు మంజూరు చేయటం జరిగిందన్నారు.యావర్ రోడ్డు వెడల్పుకు కృషి చేస్తానని, లేఅవుట్ ప్రకారం గృహ వాణిజ్య నిర్మాణాలు చేపట్టాలని అందరి సహకారం అందించాలని అన్నారు.బైపాస్ రోడ్డు 100 ఫీట్ల మీద డ్రాఫ్ట్ తెస్తే ప్రతిపక్ష నాయకులు అసత్య ప్రచారం చేసి ప్రజలను ఆగం చేశారనీ విమర్శించారు.జగిత్యాల పట్టణంలో 126 సర్వే నంబర్లు 14 జోన్ల మార్పు చేయటం జరిగిందనీ చట్ట బద్ధ అనుమతులు వస్తున్నాయనీ తెలిపారు. నూకపల్లి అర్బన్ హౌసింగ్ కాలని జగిత్యాలలో కలపడం జరిగిందనీ,అర్బన్ హౌసింగ్ కాలనిలో మౌలిక సదుపాయాలు కల్పన కోసం కృషి చేస్తా అన్నారు. వ్యక్తుల కోసం కాదు వ్యవస్థ కోసం పని చేసినప్పుడే అభివృద్ధి సాధ్యం అవుతుంది అన్నారు. మోతే చెరువు 3.5 కోట్లుతో పునరుద్ధరణ పనులు చేపడతామని, వచ్చే ఎన్నికల కోసం కాకుండా వచ్చే తరం గురించి ఆలోచన చేయాలని అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన, డిఈ ఆనంద్, కెడిసిసి జిల్లా మెంబర్ ముప్పాళ్ళ రామచందర్ రావు,మాజీ మున్సిపల్ చైర్మన్‌లు గిరి నాగభూషణం, గోలి శ్రీనివాస్,అడువల లక్ష్మణ్ మాజీ కౌన్సిలర్లు అనుమల్ల కృష్ణ హరి, శ్రీలత రామ్మోహన్రావు, జంబర్తి రాజ్ కుమార్, మహేందర్,మున్సిపల్ సిబ్బంది పట్టణ, వార్డు నాయకులు పాల్గొన్నారు.

# గొప్ప నాయకుల జీవితం మనందరికీ ఆదర్శం

### - జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

గొప్ప నాయకుల జీవితం మనందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో నిర్వహించిన కొణిజేటి రోశయ్య వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కొణిజేటి రోశయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్



రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, నేదురుమల్లి జనార్దన్ రెడ్డి, వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారని, ఆర్థిక శాఖతో పాటు రోడ్లు భవనాల రవాణా శాఖ మంత్రిగా, హౌసింగ్ శాఖ మంత్రిగా, విద్యుత్ శాఖ మంత్రిగా, హోమ్ మినిస్టర్, వైద్య ఆరోగ్యం, విద్యా శాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు అందించారని తెలిపారు.ఉమ్మడి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా సేవలు అందించారని, అనంతరం తమిళనాడు గవర్నర్‌గా పని చేశారని తెలిపారు.మహనీయుల ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి.ఎస్ లత, రాజ గౌడ్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా దత్తాత్రేయ జయంతి వేడుకలు

**సూర్య ధర్మపురి**

ప్రముఖ పుణ్యక్షేత్రం ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుబంధ దేవాలయమైన శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో దత్త జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దత్తాత్రేయ నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం శ్రీ రామలింగేశ్వరస్వామి వారికి రుద్రాభిషేకం,



దేవస్థానం ఆవరణలో గల దత్తాత్రేయ స్వామి వారికి రుద్రాబిషేకం, పురుష సూక్తం, లక్ష్మీసూక్తం, మన్య సూక్తంతో అబిషేకం, హరతి, మంత్రపుష్పం తదితర కార్యక్రమాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు జక్కు రవీందర్, సూపరింటెండెంట్ కిరణ్,వేదపండితులు పాలెపు ప్రవీణ్ కుమార్ శర్మ,సీనియర్ అసిస్టెంట్ అల్వాల శ్రీనివాస్ అర్చకులు విశ్వనాథ శర్మ, సాయికుమార్, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## ఆవాస భవన నిర్మాణానికి ఆర్థిక సాయం

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

సేవా భారతి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వాల్మీకి ఆవాస నూతన భవన నిర్మాణానికి జగిత్యాల పట్టణానికి




చెందిన వావిలాల సుజాత రు. 51,000 ఆర్థిక సాయం అందించారు. సుజాత భర్త స్వర్గీయ వావిలాల వెంకటరమణ జ్ఞాపకార్థం వారి కుమారుడు వావిలాల సాయి కృష్ణ-రమ్యలు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ నిరుపేద విద్యార్థులకు ఆశ్రయం కల్పించి వారికి విలువలతో కూడిన ఉచిత విద్య భోజనం, ఇతర వసతులు కల్పించి సమాజంలో ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్న వాల్మీకి ఆవాస నూతన భవన నిర్మాణానికి తమవంతుగా చేయూతనిచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వావిలాల శేఖర్ ఆవాస కమిటీ సభ్యులు బెజ్జంకి సంపూర్ణ చారి, చిత్తారి మధుకర్, గుండ సురేష్, సత్యం జి, ఆవాస ప్రముఖ మల్లేశం తదితరులు ఉన్నారు.

## మద్యం షాపును తొలగించాలని ధర్నా

**సూర్య కోరుట్ల రూరల్**

అయిలాపూర్ గ్రామంలో వైన్స్ షాప్ నిర్వహిస్తుండడంతో ఆ వీధి ప్రజలు ఇబ్బంది అవుతుందని వైన్స్ షాప్‌ను మాకు హీరో నుంచి తొలగించాలని బస్సు స్టాప్ అక్కడనే ఉండడంతో ఎటు ప్రయాణాలకు వెళ్లాలన్న ఆ ప్రాంతానికి వెళ్ళవలసి వెళుతామని మద్యం షాప్ అక్కడ ఉండడంతో మాకు తీవ్ర ఇబ్బందులు అవుతున్నాయని,ఆ షాప్‌ను వెంటనే ఎత్తివేయాలని



ఐలాపూర్ మల్లాపూర్ రహదారిపై ధర్నాకు దిగారు. గ్రామ కార్యదర్శి నవీన్ అక్కడికి చేరుకొని వారితో మాట్లాడి ఈ విషయాన్ని విజిలెన్స్ అధికారులకు వెళ్తాము తెలుపుతామని మీరు ధర్నా నిలిపివేయాలని వారికి సూచించడంతో ధర్నాను ఆపివేశారు.

## రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలి

### - అదనపు కలెక్టర్ బి ఎస్ లత

**సూర్య బీర్పూర్**

రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే ధాన్యం విక్రయించాలని అదనపు కలెక్టర్ బి.ఎస్ లత అన్నారు. గురువారం బీర్పూర్ మండలం తుంగూరు, కొల్వాయి తాళ్ల ధర్మారం గ్రామాల్లో ఏర్పాటు చేసిన వారి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా కొనుగోలు చేయాలని నిర్వాహకులకు సూచించారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే వరి ధాన్యంపై ప్రభుత్వ నిబంధనల మేరకు తేమశాతం తప్పనిసరిగా పరిశీలించి, నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా కొనుగోళ్ళు చేయాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని వాహనాల ద్వారా తక్షణమే రైస్ మిల్లులకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.క్లస్టర్ అధికారులకు కేటాయించిన కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అవసరమైన బరువు యంత్రాల నిర్వహణ,ధాన్యం కొనుగోళ్ళు వంటి అంశాలను నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.ఈ పరిశీలనలో బీర్పూర్ ఎమ్మార్వో బి.సుజాత, సివిల్ సప్లయ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజా భద్రతలో హోమ్ గార్డుల సేవలు అభినందనీయం

### - ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**

ప్రజాభద్రత, విపత్తు ప్రతిస్పందన, ట్రాఫిక్ నియంత్రణ, శాంతిభద్రతల నిర్వహణ వంటి విభాగాల్లో హోమ్ గార్డులు అందిస్తున్న సేవలు అత్యంత అభినందనీయమైనవని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు. గురువారం నిర్వహించిన హోమ్ గార్డ్ రైజింగ్ డే వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయం ప్రాంగణంలో మొక్కలను నాటడం జరిగింది.ఈ సందర్భం గా ఎస్పి మాట్లాడుతూ శాంతిభద్రత లు, ట్రాఫిక్, క్రైమ్ నివారణ, కమ్యూని టీ పోలీసింగ్, విపత్తు నిర్వహణ వంటి విభాగాల్లో అత్యుత్తమ పనితీరును కనబరుస్తు అత్యవసర పరిస్థితుల్లో హోమ్ గార్డులు చూపే అంకితభావం ప్రశంసనీయం అన్నారు.జిల్లా హోమ్ గార్డ్ సిబ్బంది ప్రతి డ్యూటీని బాధ్యతగా నిర్వహించే వారి క్రమశిక్షణ, సేవాస్ఫూర్తి పోలీస్ శాఖకు గర్వకారణం అన్నారు. ఈ యొక్క కార్యక్రమం లో అదనపు ఎస్పీ శేషాద్రిని రెడ్డి, రిజర్వ్ ఇన్స్పెక్టర్‌లు కిరణ్ కుమార్,సైదులు, వేణు,రిజర్వ్ ఎస్.ఐలు, హోమ్ గార్డ్, సిబ్బంది పాల్గొన్నారు.




## ఎంసీసీ, కంట్రోల్ రూమ్ కేంద్రాన్ని పరిశీలించిన స్థానిక సంస్థల అదనపు కలెక్టర్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జగిత్యాల జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజగౌడ్ గురువారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ, ఎలక్ట్రానిక్ మీడియా మానిటరింగ్ రూమ్, ఎంసీసీ కంట్రోల్ రూమ్ ఫిర్యాదు కేంద్రాన్ని పరిశీలించారు. గ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అన్ని ఫిర్యాదులకు తక్షణ ప్రతిస్పందన అవసరమని ఎన్నికల ప్రక్రియ స్వేచ్ఛగా, నిష్పాక్షికంగా శాంతియుతంగా జరిగేలా మోడల్ ప్రవర్తనా నియమావళిని కఠినంగా అమలు చేయాలని తెలిపారు. ఫిర్యాదు రిజిస్టర్లు, డాక్యుమెంటేషన్ రియల్-టైమ్ మానిటరింగ్ సిస్టమ్‌లను సమీక్షించారు, వాటి పనితీరు సత్వర ఫిర్యాదుల పరిష్కారంపై సంతృప్తి వ్యక్తం చేశారు. వారి వెంట డిపివో రఘువరన్, నోడల్ అధికారి పి.నరేష్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.





నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



## సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తికి మద్దతు ధర

### - ఏ గ్రేడ్ పత్తికి క్వింటాలుకు రూ.8100 - పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు

**సూర్య - పెద్దపల్లి రూరల్**



సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో పత్తికి మద్దతు ధర లభిస్తుందని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావు అన్నారు. మండలంలోని నిమ్మనపల్లి మహాలక్ష్మి జిన్నింగ్ మిల్లులో గురువారం సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని జిన్నింగ్ మిల్ యాజ మాన్యంతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభిం చారు. అనంతరం రైతు కలవెన మల్లేశంకు చెందిన 27 క్వింటాళ్ల 80 కిలోల పత్తిని మొదట కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ నాణ్యమైన ఏ గ్రేడ్ పత్తికి క్వింటాలుకు రూ. 8100 మద్దతు ధర ప్రభుత్వం చెల్లిస్తున్నట్లు తెలిపారు. 8 నుండి 12 శాతం లోపు తేమ ఉండేలా పత్తిని సిసిఐ కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని రైతులను కోరారు. ఈ ఏడాది వాతావరణ పరిస్థితులు అనుకూలించక పంటల దిగుబడి తగ్గిందన్నారు. రైతులు పంటల మార్పిడీపై దృష్టి సారించాలని సూచించారు. వరి పొలాలు కోసిన తరవాత కోయకాలుకు రైతులు నిప్పు పెట్టడం వల్ల భూసారం తగ్గుతుందని, పంటకు ఉపయోగపడే సారవంతమైన కీటకాలు నశించి పంటల దిగుబడి తగ్గుతుందని రైతులు పంట అవశేషా లను భూమిలో కలియదున్నాలని తెలిపారు. పత్తి చివరి దశలో ఉన్నదని, దాని స్థానంలో యాసం గి సాగుగా మొక్కజొన్న సాగుతో అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. హైబ్రిడ్ సీడ్ మొక్క జొన్న సాగుతో ఎక్కువ దిగుబడి సాధించి లాభా లు పొందవచ్చని, ఆదిశగా రైతులు అడుగులి వేయాలని పిలుపుని చ్చారు. సేంద్రియ ఎరువుల వాడకం వల్ల పంటల సాగుకు కలిగే ప్రయోజ నాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిన్నింగ్ మిల్ యజమానులు నర్సింగరావు, మంగారావు, సిసిఐ అధికా రులు,రైతులు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకు లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 'ఖని' ముఖద్వారంలో భారీ గణేష్ విగ్రహం ఏర్పాటు పనులు ప్రారంభం

### -టెంపుల్ టౌన్‌గా తీర్చిదిద్దుతా -రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**




ప్రజల శ్రేయస్సు, వారికి జ్ఞానం, విజయం చేకూర్చేందుకు ఊరిక ముఖద్వారంలో భారీ గణేష్ విగ్రహం ఏర్పాటు చేయడం జరుగుతుందని రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ మేరకు గురువారం ఇక్కడి మునిసిపల్ టీ జంక్షన్ వద్ద 27 అడుగుల గణపతి విగ్రహ నిర్మాణానికి రాజ్ ఠాకూర్ ఆయన సతీమణి మనాలి ఠాకూర్ తో కలిసి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించి పనులు ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాముడు నడిచిన నేల, కాకతీయుల కాలంలో గుళ్ళ ప్రాంతంగా పిలువబడిన రామగుండం పారిశ్రామిక ప్రాంతాన్ని టెంపుల్ టౌన్‌గా అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక అబద్ధంగా ముందుకు వెళ్లడం జరుగుతుందని చెప్పుకొచ్చారు. ఇప్పటికే ఈ ప్రాంతంలో ఉన్న దేవాలయాలను పునరుద్ధరించడం, కొత్తవి 29 గుళ్ళు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి దేవాలయం చుట్టూ మార్కెట్లు, పర్యాటక కేంద్రాలు అభివృద్ధి అభివృద్ధి చేసి ఆధ్యాత్మిక-సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. అన్ని మతాల ను గౌరవిస్తూ ప్రతి పండుగను ప్రజలందరూ కలిసి చేసుకునే విధంగా ఒక మంచి వాతావరణాన్ని ఇక్కడ తీసుకువచ్చేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముస్లిం, క్రిస్టియన్ మైనార్టీల కోసం కూడా ఆలయాలు నిర్మించడం జరుగుతుందని, మత సామరస్యానికి ప్రతీకగా రామగుండం ప్రాంతాన్ని తీర్చిదిద్దుతానని అన్నారు. ప్రజల ఆశీర్వాదం, ఆదరణ, ప్రోత్సాహంతో రెండేళ్ల కాలంలో అభివృద్ధి కి చిరునామాగా రామగు ండం నియోజకవర్గాన్ని తీర్చిదిద్దేందుకు శక్తివంచన లేకుండా పనిచేయడం జరిగిందని, రాబోయే మూడేళ్లలో అభివృద్ధికి చిరునామాగా రామగుండం నియోజకవర్గాన్ని తీర్చిదిద్ది ప్రజల ముందు ఉంచుతానని రాజ్ ఠాకూర్ అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగరేణి రామగుండం ఏరియా-1 జనరల్ మేనేజర్ డీ.లలిత్ కుమార్ తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ అధికారులను కలిసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**



అంతర్గాం మండల కేంద్రంలో ప్రతిపాదిత విమానాశ్రయం ఏర్పాటు స్థలాన్ని పరిశీలించేందుకు గురువారం ఢిల్లీ నుంచి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందం ఇక్కడికి వచ్చింది. ఈ సందర్భంగా ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా బృందాన్ని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మర్యాద పూర్వకంగా కలిశారు. ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు సాధ్యసాధ్యులపై అధికారులతో సమీక్షించారు. అంతర్గాం మండల కేంద్రంలోని ప్రతిపాదిత 977 ఎకరాల స్థలాన్ని అధికారులు పరిశీలించారు. అలాగే ఎల్లంపల్లి గోదావరినది పరిసర ప్రాంతాలలు, స్పిన్నింగ్, వీవింగ్ మిల్ తదితర ప్రాంతాలను ప్రత్యేకంగా పరిశీలించారు. అనంతరం ఎన్టీపీసీ పర్మినెంట్ టౌన్షిప్ లోని జ్యోతి భవన్ కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారిని మర్యాదపూర్వకంగా కలిశారు. అంతర్గాం లో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు విషయంలో గతంలో సీఎం రేవంత్ రెడ్డి తో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులతో సమీక్షించినట్లు తెలిపారు. అంతర్గాం ప్రాంతంలో ఎయిర్‌పోర్ట్ ఏర్పాటు కు అనువైన స్థలం ఉందని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. అయితే ఇప్పటికే పూర్తిస్థాయిలో ఫిజిబిలిటీ రిపోర్టు తయారు చేస్తున్నామని అనంతరం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తామని ఎమ్మెల్యేతో అధికా రులు ప్రస్తావించారు. భవిష్యత్తులో ఎయిర్‌పోర్టు ఏర్పాటు వల్ల ఉమ్మడి కరీంనగర్ జిల్లాతో పాటు ఆదిలాబాద్ జిల్లా ప్రాంత ప్రజలు, పారిశ్రామిక ప్రాంతాల్లోని అధికారులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఇంకా ఈ సమావేశంలో పెద్దపల్లి ఆర్డీఓ గంగయ్య, అంతర్గాం తహసిల్దార్ రవీందర్ పటేల్, అన్ని ప్రభుత్వ శాఖల జిల్లా అధికారులు, ట్రాన్స్కో, ఎలక్ట్రిసిటీ, ఇరిగేషన్, గ్రౌండ్ వాటర్, ఎన్టీపిసి, సింగరేణి, బిల్డింగ్ డిపార్ట్మెంట్, ప్లానింగ్ డిపార్ట్మెంట్, పోలీస్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.

## కురుమ సంఘం నూతన కార్యవర్గ నియామకం

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ గ్రామ కురుమ సంఘం నూతన కార్యవర్గం నియామకం గ్రామ కురుమ సంఘం భవనంలో నిర్వహిం చారు. కురుమ సంఘం నూతన అధ్యక్షులుగా గోపు మహేందర్, ఉపాధ్యక్షులుగా నరిగే శంకర్, గౌరవ అధ్యక్షులుగా తూండ్ల పెద్ద రాజయ్య, సలహాదారులుగా పోతరాజు సతీష్, కార్యవర్గ సభ్యులుగా నీలి రాజయ్య, దుర్కి పర్వతాలు, గోవిందుల పర్వతాలు, గుంటి శ్రీనివాస్, కొమ్ము మల్లేష్, సాన కొమురయ్య, దుర్కి కుమార్, కంచు పోచాలు, జట్టి రాజయ్య, నరిగే చంద్రయ్య, ఈర్ల ప్రశాంత్ లు నియమితులైనారు.

**కురుమ సంఘం అభివృద్ధికి కృషి చేస్తా:-**

కమాన్ పూర్ కురుమ సంఘం అధ్యక్షుడు గోపు మహేందర్, ఉపాధ్యక్షులు నరిగే శంకర్ లు అన్నారు. కమాన్ పూర్ మండల కేంద్రంలో గురువారం కమిటీ నియామకం అనంతరం వారు మాట్లాడారు. కమాన్ పూర్ గ్రామ కురుమ సంఘం సభ్యులు మాపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చేయ కుండా సంఘం అభివృద్ధికి, కురుమల అభ్యున్నతికి శాయశక్తుల కృషి చేస్తామన్నారు. సంఘం సభ్యుల, పెద్దల సలహాలు, సూచనలు తీసుకుంటూ సంఘాన్ని పురోగతి దిశలో ముందుకు తీసుకెళ్తామని అన్నారు.

## ఆన్ లైన్ లో నల్లా బిల్లు చెల్లింపు

**సూర్య-గోదావరిఖని:**



ఆన్ లైన్ లో నల్లా బిల్లు చెల్లించే సౌలభ్యాన్ని రామగుండం నగర పాలక సంస్థ అమలు లోకి తీసుకువచ్చింది. ఈ మేరకు జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె.అరుణశ్రీ గురువారం నగర పాలక సంస్థ కార్యాలయంలో హాండ్ హెల్డ్ మిషన్ ద్వారా నల్లా బిల్లు స్వీకరించి మొదటి రశీదు వినియోగదారుకు అందజేశారు. రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నల్లా కనెక్షన్ వినియోగదారులు ఇప్పటి వరకు నగర పాలక సంస్థ కార్యాలయం కౌంటర్ లో, బిల్ కలెక్టర్ కు నగదు చెల్లించి మాన్యువల్ రశీదు పొందే వారిని, మరో సారి బిల్లు చెల్లిం చేటప్పుడు నల్లా కనెక్షన్ జారీ చేసిన సంధర్భంగా ఇచ్చిన పాస్ బుక్, పాత రశీదు అవసరం ఉండేదని చెప్పారు. కానీ ఇప్పుడు ఆన్ లైన్ సదుపా యం అందుబాటులోకి రావడంతో ఇంటర్ నెట్ సదుపాయం ఉన్న కంప్యూ టర్ లేదా స్మార్ట్ ఫోన్ ద్వారా సిడిఎంఎ వెబ్ సైట్ ఓపెన్ చేసి ఎక్కడి నుండైనా నగదు రహితంగా బిల్లు చెల్లించవచ్చని అరుణశ్రీ తెలిపారు. అవసరమైతే సమీపం లోని మీ-సేవా కేంద్రం లో కూడా చెల్లించవచ్చని, వార్డు అధికారి వద్ద ఉన్న హాండ్ హెల్డ్ మిషన్ ద్వారా చెల్లించి ఆన్ లైన్ రశీదు పొంద వచ్చని చెప్పారు. ఆస్తి పన్ను చెల్లింపు లు కూడా ఆన్ లైన్ లో జరుగుతుం డడంతో ఒకే సారి రెండు బిల్లులు చెల్లించవచ్చని, ప్రస్తుతం 2025-26 ఆర్థిక సంవత్సరానికి సంబందించి నల్లా బిల్లు చెల్లించడానికి అవకాశం ఉందని గుర్తు చేశారు. ఆన్ లైన్ సదుపాయం తో రామగుండం నగర పాలక సంస్థ పరిధిలో నల్లా కనెక్షన్ ఉన్న 40,244 వినియోగదా రులకు ప్రయోజనం చేకూరనుంది. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పివి.రామన్, సీనియర్ అసిస్టెంట్ సాగర్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ శంకర్ రావు, మెప్మా టిఎంసి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు

**సూర్య ముత్తారం**



మృతురాలి కుటుంబాన్ని పరామర్శిం చిన మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్. ముత్తారం మండలంలోని కేశనపల్లి గ్రామంలో శేరు విజయ ఇటివల మర ణించగ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, ఆమె భర్త చేరు రమేష్ ను పరామర్శించి, కుటుం బానికి ధైర్యాన్ని ఇచ్చిన మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్. వీరి వెం ట మాజీ సర్పంచి నూనె కుమార్, ఉప సర్పంచ్ తాత స్వప్న బాలు, సింగ ల్ విండో డైరెక్టర్ గిరి వీరేందర్, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామడుగు గ్రామ అభివృద్ధి నా ధ్యేయం...

## - ఒక్కసారి ఛాన్స్ ఇవ్వండి... ప్రజలను ఓటు అభ్యర్థించిన తోట కృష్ణ
## - ప్రముఖ జర్నలిస్ట్ సర్పంచ్ అభ్యర్థి తోట కృష్ణ...

**సూర్య రామడుగు**

రామడుగు గ్రామఅభివృద్ధి చేయాలనే తపన నా ముఖ్య ఉద్దేశం అని ప్రముఖ జర్నలిస్టు సర్పంచ్ అభ్యర్థి తోట కృష్ణ వెల్లడించారు. ఈ సందర్భంగా గురువారం సూర్యప్రతినిధితో మాట్లాడుతూ రామడుగు గ్రామంలోప్రధాన రహదారిని డబల్ రోడ్డుగా విస్తరణ చేసి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయిస్తానని అన్నారు.రైతులకు కావలసిన సాగు నీరుకై చెక్ డ్యాముల మరమ్మత్తులు విద్యార్థులకు బస్సెల్టర్ సౌకర్యంతో పాటు మూత్రశాలల నిర్మాణాలు, పోచమ్మ చౌరస్తా నుండి శ్రీరాములపల్లి శివారు వరకు వరుస క్రమ వీధి ఎల్ఈడి వీధి దీపాలను ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. విద్యానగర్ పోచమ్మ చౌరస్తా కురుమవాడకు అందుబాటులో ఉండే విధంగా మరో పల్లె దవాఖాన తోపాటు ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య మురికి కాలువల పరిష్కారం చేస్తానన్నారు. అర్హులైన వృద్ధులకు ప్రభుత్వం నుండి పెన్షన్లు మంజూరు తో పాటు గ్రామంలో ఏ వీధిలోనైనా ఎటువంటి సమస్యలు వచ్చిన వెనువెంటనే సమస్యలు పరిష్కరిస్తానని ఈ సందర్భంగా ప్రజలకు హామీ ఇచ్చారు. గతంలో రెండు సార్లు పోటీ చేసి స్వల్పమెజారిటీతో ఓడిపోయానని అయినప్పటికీ ఎలాంటి నిరాశ చెందకుండా ప్రజల కోసం అను నిత్యం సమస్యలను అధికా రుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తున్నానని అన్నారు. ఈ నెల 11న జరగబోయే సర్పంచ్ స్థానాల ఎన్నికలలో ఈ ఒక్కసారి తనకు ఓటు వేసి గెలిపించాలని గ్రామ ప్రజలను అభ్యర్థించారు.



## బిజెపితోనే అభివృద్ధి...

**- జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి**

**సూర్య, వీణవంక**



ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కృషితో గ్రామాల అభివృద్ధి సాధ్యం అవుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. హుజురాబాద్ నియోజకవర్గం లోని జమ్మికుంట, వీణవంక, ఇల్లంతకుంట మండలంలోని మాచినపల్లి, మల్యాల గ్రామాల నుండి బిజెపి పార్టీలో జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో చేరడం జరిగింది. కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ హుజురాబాద్ నియోజకవర్గంలో అభివృద్ధి కొరకై నిరంతరం కృషి చేస్తున్నారని, రాబోయే సర్పంచ్ ఎన్నికల తర్వాత అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారని, వారు అభివృద్ధిని చూసి మేము పార్టీలో చేరామని టిఆర్ఎస్ నాయకుడు పర్లపెల్లి శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకురాలు గుడికందుల పావని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల రాజేందర్, పుప్పాల రఘు, మండల అధ్యక్షులు సంపెల్లి సంపత్ రావు, బైరెడ్డి రమణా రెడ్డి, కొలకాని రాజు, తూర్పాటి రాజు, ఉప్పుల రమేష్, బండారి తిరుపతి యాదవ్, దొంతరవేణ రమేష్ యాదవ్, పల్రెపల్లి మనమ్మ, సంపత్ రావు, సాంబమూర్తి, శ్రీనివాస్, అబిడి తిరుపతి రెడ్డి, రావుల విజయ్, కైలాసకోటి గణేష్, చేర్యాల విజయ్, కార్యకర్తలు పాల్గొన్నారు.

**- చేరికలు...**

వీణవంక మండలం ఘన్ముకుల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నుంచి 10 మంది వార్డు సభ్యులతో పాటు పలువురు బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో బిజెపి లోకి చేరారు. కాగా గాజుల సంపత్, పాకాల రవీందర్ రెడ్డి, గాజుల అశోక్, చంద్రయ్య, విజయ్, కోమల్ రెడ్డిలు కండువా కప్పుకున్న వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు బత్తిని నరేష్ గౌడ్, జిల్లా కార్యదర్శి నరసింహ, రామిడి ఆదిరెడ్డి, ముత్యాల రవీందర్, సదానందం, హరీష్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## డిసిసి కార్యాలయంలో మాజీ సీఎం రోశయ్యకు నివాళులు

**సూర్య, కరీంనగర్**



దివంగత మాజీ ముఖ్యమంత్రి కొణిజేటి రోశయ్య నాల్గవ వర్ధంతి సందర్భాన్ని పురస్కరించుకొని జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు కంకణాల అనిల్ కుమార్ గుప్తా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమానికి కూడా చైర్మన్ నరేందర్ రెడ్డి హాజరై రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది.ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ మాట్లాడుతూ..రోశయ్య రాష్ట్ర ముఖ్యమంత్రిగా తమిళనాడు గవర్నర్‌గా,ఆర్థిక శాఖ మంత్రిగా పలు పదవులు చేపట్టి,పదవులకే వన్నెతెచ్చినాడని ఆయన చేసిన సేవలను కొనియాడుతూ ఆయన చూపిన బాటలో నడవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు శ్రావణ నాయక్, కొర్వి అరుణ్ కుమార్, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, సలీముద్దీన్, అబ్దుల్ రెహమాన్, అనిల్, కోడూరు రవీందర్ గౌడ్, దన్నా సింగ్, మామిడి సత్యనారాయణ రెడ్డి,హసీనా, కుంభాల రాజకుమార్, ముద్దసాని క్రాంతి, సిరిపురం నాగప్రసాద్, నేతికుంట యాదయ్య, చింతల కిషన్,పర్వత మల్లేశం, శిల్ప, జ్యోతి రెడ్డి,జీలకర్ర రమేష్, అందశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే వేసవి సీజన్‌కు ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**సూర్య, కరీంనగర్ టౌన్**



కరీంనగర్ సర్కిల్ సమావేశ మందిరంలో గురువారం నిర్వహించిన రివ్యూ సమావేశంలో సూపరింటెండింగ్ ఇంజనీర్ మేక రమేష్ బాబు రాబోయే వేసవి సీజన్‌కు ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని ఏఈలు, ఏడీఈలకు ఆదేశించారు.ఓవర్‌లోడ్ అయ్యే అవకాశమున్న పవర్, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్లను అదనంగా ఏర్పాటు చేయడం లేదా సామర్థ్యం పెంచాలని సూచించారు. 33 కేవీ, 11 కేవీ లైన్లు ఒత్తిడికి గురయ్యే ప్రాంతాల్లో కొత్త లైన్లు వేయాలని అన్నారు.వినియోగదారులకు అంతరాయం లేకుండా లైన్ మెయింటెనెన్స్ చేయాలని, వ్యవసాయ కనెక్షన్లు 15 రోజుల్లోపు, గృహ–వాణిజ్య మీటర్లు 7 రోజుల్లోపు జారీ చేయాలని ఆదేశించారు. 1912 ద్వారా వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని, విద్యుత్ ప్రమాదాలు నివారించేందుకు పొలం–పల్లె–పట్టణ బాటలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ సమావేశంలో DEలు, SAO రాజేంద్రప్రసాద్, ఏడీఈలు, ఏఈలు మరియు ఇతర అధికారీలు పాల్గొన్నారు.

## రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం

**సూర్య, తిమ్మాపూర్**

కరీంనగర్ పోలీస్ కమిషనర్ సూచనల మేరకు గురువారం తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీలో ఎల్ఎండి కాలనీ పోలీసులు రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా అధిక వేగంతో వాహనాలు నడుపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వల్ల కలిగే ప్రమాదాలపై అధికారులచే వివరంగా అవగాహన కల్పించారు.అలాగే Defensive Drivingపై ప్రతి వాహనదారుడు అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరాన్ని అధికారులు స్పష్టం చేశారు. రోడ్డుపై ప్రతి ఒక్కరి జాగ్రత్త కుటుంబాల భద్రతకు కూడా సంబంధించినదని, గమ్యానికి సురక్షితంగా చేరుకోవడం అత్యంత ముఖ్యం అని ఎల్ఎండి కాలనీ ఎస్సై శ్రీకాంత్ గౌడ్ సూచించారు.రోడ్డు భద్రతను నిర్లక్ష్యం చేయకూడదని, చిన్నపాటి అజాగ్రత్త కూడా పెద్ద ప్రమాదాలకు దారితీస్తుందని ప్రజలకు హెచ్చరికలు జారీ చేశారు.ఆవగాహన కార్యక్రమంలో స్థానిక ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో దత్తాత్రేయ జయంతి వేడుకలు

**సూర్య, హుజురాబాద్**



త్రిమూర్తుల ప్రతిరూపంగా భావించే దత్తాత్రేయ స్వామి జయంతి వేడుకలు గురువారం హుజురాబాద్ పట్టణంలోని సత్సంగంలో ధ్యాన గురు చింత అనిల్ కుమార్ ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా దత్తాత్రేయ జననం, దత్తాత్రేయ స్వామి గొప్పతనం, రామాయణ, మహాభారతాల్లో ఆయన గురించి విశేషాలను వివరించారు. నేటి యాంత్రిక కాలంలో మానసిక ఒత్తిళ్లు పెరుగుతున్నాయని, దానిని తట్టుకోవడానికి ప్రతి ఒక్కరూ ధ్యానంపై శ్రద్ధ వహించాలని కోరారు. ధ్యానం యొక్క గొప్పతనాన్ని ఆహుతులకు వివరించారు. శాకాహార ఆహారం తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలను ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మురికి రవీందర్, మూగల రాజిరెడ్డి, రమేష్ గౌడ్, క్యాస రవీందర్, యాదగిరి, విజయ్, ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రెండో రోజు సర్పంచ్ నామినేషన్ల పర్వం

**సూర్య, పెగడపల్లి**



మండలంలో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో భాగంగా రెండో రోజు గురువారం సర్పంచ్ నామినేషన్ల పర్వం కొనసాగింది. 23 గ్రామాల సర్పంచ్ స్థానాలకు 34 నామినేషన్లు, 162 వార్డు మెంబర్ స్థానాలకు 137 నామినేషన్లు వచ్చినట్టు ఎంపీడీవో ప్రేమ్ సాగర్ తెలిపారు. రెండు రోజులుగా స్వీకరిస్తున్న నామినేషన్‌లో భాగంగా మొత్తం 69 సర్పంచి 209 వార్డు సభ్యుల నామినేషన్లు వచ్చినట్లు ఎంపీడీవో తెలిపారు. ఈరోజు సాయంత్రం ఐదు గంటల వరకు నామినేషన్ల ప్రక్రియ పూర్తవుతుందని ఎంపిడిఓ పేర్కొన్నారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా కూరగాయల తిరుపతి పటేల్ నియామకం

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ జిల్లా కొత్తపల్లి మండలం ఖాజీపూర్ గ్రామానికి చెందిన కూరగాయల తిరుపతి పటేల్‌ను మున్నూరు కాపు సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నియమించారు. ఈ సందర్భంగా తిరుపతి పటేల్ మాట్లాడుతూ తెలంగాణలో మున్నూరు కాపు సమాజ ఐక్యత, అభ్యున్నతి కోసం కట్టుబడి పనిచేస్తానని తెలిపారు.తన నియామకానికి సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పుటం పురుషోత్తం పటేల్,కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర మంత్రి బండి సంజయ్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరి శంకర్,జిల్లా అధ్యక్షుడు బొమ్మ రాధాకృష్ణ,జిల్లా ప్రధాన కార్యదర్శి నాలువల రవీందర్,మంకమ్మ తోట అధ్యక్షుడు ముప్పిడి సునీల్ కుమార్ పటేల్,అలాగే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కనకం అమర్ పటేల్, దామర సంతోష్ పటేల్, కంజర్ల రేణుక తదితరులు పాల్గొన్నారు.

## వాగులో స్మశానవాటిక నిర్మాణంపై స్థానికుల అభ్యంతరం

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ కార్పొరేషన్ 1వ డివిజన్ పరిధిలో వాగులో స్మశాన వాటిక నిర్మాణంపై స్థానికులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. రూ.49.50 లక్షల వ్యయంతో వాగులో చేపడుతున్న నిర్మాణం వర్షాకాలంలో నీటిమట్టి ప్రవాహానికి లోనై కొట్టుకుపోయే ప్రమాదం ఉందని వారు పేర్కొన్నారు.గతంలో స్థానికుల ఫిర్యాదుతో కలెక్టర్ ఆదేశాల మేరకు పనులు నిలిపివేసి ప్రత్యామ్నాయ స్థలం పరిశీలించినప్పటికీ, కాంట్రాక్టర్ తిరిగి పాత ప్రదేశంలోనే పనులు పునఃప్రారంభించినట్లు తెలిపారు. వాగులో నిర్మిస్తున్న ఈ స్మశానవాటిక ప్రజలకు భవిష్యత్తులో ఉపయోగం ఉండదని, రైతులకు వర్షాకాలంలో ఇబ్బందులు కలుగుతాయని పేర్కొన్నారు.స్మశానవాటికను ప్రజలకు అనుకూలమైన, శాశ్వతంగా ఉపయోగపడే ప్రదేశంలో ఏర్పాటు చేసి ప్రభుత్వ నిధులను కాపాడాలని అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఆకుల చందు (నేషనల్ వెల్ఫేర్ సెక్రటరీ),ఎగ్గడి శ్రీనివాస్ (జిల్లా కార్యదర్శి),కొత్తపేట రాజయ్య (టీజీ స్టేట్ సెక్రటరీ),గొల్లపల్లి మహిపాల్ (సౌత్ ఇండియా ఇంచార్జ్), జింక శరత్ కుమార్, హనుమండ్ల వెంకటరమణ రెడ్డి తదితరులు వినతి పత్రం అందజేశారు.

# ఒక్క సారి సర్పంచ్‌గా అవకాశం ఇవ్వండి

**- ఐదేళ్లు కోతులు లేకుండా పట్టేస్తా**

**- కోతులు పట్టని యెడల రెండు ఎకరాల భూమిని గ్రామపంచాయతీకి బాండ్ పేపర్ పై రాసిస్తానని హామీ**

**- రేకొండ గ్రామ సర్పంచ్ అభ్యర్థి అల్లెపు సంపత్**

**సూర్య చిగురుమామిడి**



తెల్లవారితే ఇంటి ముందు కోతుల సమస్య రోజురోజుకు ప్రమాదకరంగా మారడం, మనుషులపై కోతులు దాడులు చేసి గాయపరచడం, వ్యవసాయ పొలాల వద్ద ఉన్న పంటలను కోతులు ధ్వంసం చేస్తుండడంతో ప్రజలు కోతుల సమస్యతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.కోతల సమస్యను తీర్చే వారికే తమ ఓట్లు వేస్తామంటూ అన్ని వర్గాల ప్రజలు తేల్చి చెప్పడంతో అదే గ్రామానికి చెందిన అల్లెపు సంపత్ ముందుకు వచ్చారు.తనకు ఒకసారి సర్పంచ్‌గా అవకాశం ఇస్తే ఐదేళ్లు కోతులు లేకుండా, గ్రామ శివారులో సైతం ఒక్క కోతి లేకుండా పట్టుకుని తీసుకువెళ్లి అటవీ ప్రాంతంలో వదిలిపెడతానని హామీ ఇస్తున్నాను.అదే గ్రామానికి చెందిన కోతులను పట్టే అల్లెపు సమ్మయ్య బృందానికి ఐదు సంవత్సరాలు కోతులు పట్టేందుకుగాను 6లక్షల రూపాయలకు ఒప్పందం కుదుర్చుకున్నాను. అందుకు గాను లక్ష రూపాయలు మొదటిదాఫగా అందజేసి 250 కోతులను పట్టి ప్రజల ముందు చూపించాడు. ప్రజలకు సేవ చేయాలి, గ్రామాన్ని అభివృద్ధి చేయాలనే తపనతో రెండుసార్లు ఎంపీటీసీ సభ్యుడిగా మరోసారి సర్పంచ్‌గా, ఒకసారి వార్డ్ నెంబర్‌గా పోటీ చేశానని అతి తక్కువ మెజార్టీతో ఓటమిపాలయ్యానని సంపత్ తెలిపారు. ప్రస్తుతం బీసీ రిజర్వేషన్ అనుకూలించడంతో మరోసారి సర్పంచ్‌గా నామినేషన్ వేశానని, తనకు అవకాశం కల్పించాలని రేకొండ గ్రామ ప్రజలను వేడుకుంటున్నారు. గ్రామంలో ఎన్నో సమస్యలు ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నాయని,భారీ వర్షాలు కురిస్తే జలదిగ్బంధంలో గ్రామం ఉంటుందని ప్రజా సమస్యలు తీర్చే నాయకుడు రావడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తనకు సర్పంచ్‌గా అవకాశం కల్పించిన ఐదేళ్లలో ఎప్పుడైన కోతులు పట్టలేని ఎడల తనకున్న రెండు ఎకరాల భూమిని గ్రామపంచాయతీకి బాండ్ పేపర్‌పై రాసిస్తు తన కుటుంబ సభ్యులతో సంతకాలు చేయించి ఇస్తున్నట్లు సంపత్ పేర్కొన్నారు. కోతుల సమస్యతో పాటు గ్రామంలో ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను పరిష్కరించడానికి ఆశయంతో వస్తున్న సంపత్‌ను ప్రజలంతా కలిసి ఎన్నుకొని తనకు అండగా నిలవాలని మాజీ సర్పంచ్ కొత్తూరు వెంకట మల్లయ్య ప్రజలను కోరారు.

## బద్దిపల్లి గ్రామ బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా తాండ్ర రాజశేఖర్

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ రూరల్ మండలం బద్దిపల్లి గ్రామ బిజెపి సర్పంచ్ అభ్యర్థిగా తాండ్ర రాజశేఖర్ బరిలో నిలిచారు. బిఆర్ఎస్ నాయకులు తాండ్ర రాజశేఖర్ బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణా రెడ్డి ఆధ్వర్యంలో కాషాయ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బద్దిపల్లి గ్రామ బిజెపి సర్పంచి అభ్యర్థిగా తాండ్ర రాజశేఖర్ పోటీ చేస్తున్నారు. కార్యక్రమంలో మండల ఎలక్షన్ ఇన్చార్జి పొన్నం వెంకట రమణ, మండల అధ్యక్షులు కుంట తిరుపతి, మాజీ అధ్యక్షులు కడార్ల రతన్ కుమార్, జిల్లా కౌన్సిల్ మెంబర్ వేముల అనిల్, శక్తి కేంద్ర ఇన్చార్జి పోర్తి అనిల్, డాక్టర్ సునీల్ మంగళం, పోరెడ్డి నరేందర్ రెడ్డి, బూత్ అధ్యక్షులు ముఖ్యనాయకులు, ఆరు గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు, కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్ విద్యార్థులకు SGF జాతీయస్థాయి బాస్కెట్‌బాల్ పోటీల్లో ప్రవేశం

**సూర్య కరీంనగర్**



కొత్తపల్లి అల్ఫోర్స్ ఇ-టెక్నో స్కూల్‌కు చెందిన బి. సిద్ధార్థ (10వ తరగతి), ముక్త హసిని (9వ తరగతి) ఎస్జీఎఫ్ రాష్ట్రస్థాయి బాస్కెట్ బాల్ పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించారు.ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ పుష్పగుచ్ఛాలు అందజేశారు. క్రీడలు విద్యార్థుల వ్యక్తిత్వ వికాసంలో కీలకమని, పాఠశాలలో సమర్థవంతమైన శిక్షణతో ప్రతిభావంతులను గుర్తించి ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌కు చేరిన ఎన్నికల సామాగ్రి

**సూర్య, హుజురాబాద్**



స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ కోసం గురువారం హుజురాబాద్ మండల పరిషత్ కార్యాలయానికి ఎన్నికల సామాగ్రి చేరుకుంది.
మండలంలో 20 గ్రామ పంచాయతీలు ఉండగా, సర్పంచ్, వార్డు సభ్యుల పదవుల కోసం ఈనెల 17న ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నికల నిర్వహణ కోసం అవసరమైన సామాగ్రి, కవర్లు, స్టాంప్ ప్యాడ్లు, సంచులు, ఇతర సామాగ్రి జిల్లా కేంద్రం నుండి ఎంపిడివో కార్యాలయంలోకి వచ్చింది.ఎలక్షన్‌కు అవసరమైన సామాగ్రిని అధికారులు తీసుకుని ఒక ప్రత్యేకమైన గదిలో భద్రపరిచారు. కాగా ఈ సామాగ్రిని పోలింగ్ కేంద్రాల వారిగా విభజించి వారికి ఈనెల 16వ తేదిన అధికారులు అందజేయనున్నారు.

## గ్రామాభివృద్ధే నా లక్ష్యం

**- కనపర్తి సర్పంచ్ బరిలో మహాకళ ఉమాదేవి-శ్యాంసుందర్ రెడ్డి**

**సూర్య వీణవంక**



వీణవంక మండలం కనపర్తి గ్రామాభివృద్ధిని ధ్యేయంగా ముందుకు సాగుతూ, స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ గురువారం మొదలు కాగా, వీణవంక మండలం కనపర్తి గ్రామానికి చెందిన మహాకళ ఉమాదేవి -శ్యాంసుందర్ రెడ్డి సర్పంచ్ అభ్యర్థిగా తన నామినేషన్‌ను దాఖలు చేశారు. నామినేషన్ అనంతరం ఆమె మాట్లాడుతూ...రాబోయే రోజుల్లో గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గతంలో కూడా గ్రామానికి సేవ చేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో శశి కుమార్, పులి ప్రకాష్, వెంకటేష్, అశోక్, పర్లపెల్లి తిరుపతి, రాజిరెడ్డి,మహాకళ,సహదేవ్, పర్లపల్లి బొందయ్య, కరుణ, తిరుపతితో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## హిజ్రాలతో సర్పంచ్ అభ్యర్థి ప్రత్యేక పూజలు

**సూర్య తిమ్మాపూర్**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని మహాత్మా నగర్ గ్రామపంచాయతీ సర్పంచ్‌గా పోటీ చేస్తున్న నల్ల నాగరాణి అలియాస్ దేవిక-వెంకటేష్, సమీపంలో గల దత్తాత్రేయ ఆలయంలో గురువారం ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఇటీవల మహాత్మనగర్ సర్పంచిగా నల్ల నాగరాణి దేవిక నామినేషన్ దాఖలు చేయగా గురువారం ముత్తయిదులకు బొట్టుపెట్టి సర్పంచిగా విద్యావంతురాలిన తనను గెలిపించాలని షురూ చేశారు. తనను గ్రామస్తులు ఆశీర్వదించి ఆదరించి గెలిపిస్తే గ్రామంలో సిసి రోడ్లతో పాటు డ్రైనేజీ,వ్యవస్థను మారుస్తానని అలాగే యువకులకు జిమ్ము,సెంటర్ను ఏర్పాటు చేస్తానని క్రీడా గ్రౌండ్‌ను చేపిస్తానని తెలిపారు.గత కొన్ని ఏళ్లుగా గతంలో ఏ పాలకులు చేయలేని అభివృద్ధిని చేసి చూపిస్తానని స్పష్టం చేశారు. చదువుకున్న విద్యావంతులకు ఓటేసి తమ గ్రామాన్ని అభివృద్ధి చేసుకునే దిశగా పాటుపడాలని యువత ఆలోచించి ఓటు వేయాలని కోరారు. మందుకు నోటుకు బానిసైతే తమ గ్రామాభివృద్ధి కుంటుపడుతుందని అలా కాకుండా నిజాయితీగా తమ ఓటు హక్కును వినియోగించుఉన్నప్పుడే గ్రామ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో భావిక, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## సుబ్రహ్మణ్య స్వామికి ఫలపంచామృతాభిషేకం

**సూర్య కరీంనగర్**



కృతికా నక్షత్రం పురస్కరించుకుని గురువారం కరీంనగర్ నగునూర్‌లోని పరివార సమేత దుర్గాభవానీ దేవాలయంలోని ఉమాసుతుడైన శ్రీవల్లి దేవసేన సహిత సుబ్రహ్మణ్య స్వామి వారలకు ఆలయ అర్చకులు స్వామి వారలకు విశేష అభిషేకం, ఫలపంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం స్వామి వారలకు నూతన వస్త్రాలంకరణ చేసి విశేష హారతి, ప్రత్యేక పూజలు చేసారు. ఈ పూజల్లో ఆలయ ఫౌండర్ చైర్మెన్ వంగళ లక్ష్మన్, కమిటి సభ్యులు వేములవాడ ద్రోణాచారి, నీరుమల్ల తిరుపతితోపాటు భక్తులు పాల్గోన్నారు.

## మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్‌ను పరామర్శించిన ఎమ్మెల్యే గంగుల

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రెడ్డవేణి మధు మాతృమూర్తి రెడ్డవేణి వజ్రమ్మ అనారోగ్యంతో నేడు ఉదయం పరమపదించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ బావుపేట లోని వారి స్వగృహానికి వెళ్లి వజ్రమ్మ చిత్రపటం వద్ద పూలు వేసి నివాళులర్పించి రెడ్డవేణి మధు కుటుంబ సభ్యులను ఓదార్చారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత-మహేష్,నాయకులు కమల మనోహర్,పెంచాల ఆంజనేయులు, రాంగోపాల్, గుర్రాల చంద్రయ్యతో పాటు గ్రామస్థులు, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ కరాటే పోటీల్లో రాణించిన కోటా కాలేజ్ విద్యార్థిని

**సూర్య కరీంనగర్**



విశాఖపట్నంలో నవంబర్ 27-30 తేదీల్లో జరిగిన జాతీయస్థాయి కరాటే పోటీల్లో కరీంనగర్ కోటా కాలేజ్ విద్యార్థిని కె. రిషిక మెరిసింది. జూనియర్స్ 16-18 ఏళ్ల విభాగంలోని కుమితే విభాగంలో రిషిక వెండి పతకం, కటాలో కాంస్య పతకం సాధించింది.రిషిక విజయంపై కాలేజ్ చైర్మన్ డా. డి. అంజిరెడ్డి, అధ్యాపకులు అభినందనలు తెలిపారు. క్రమశిక్షణ, కఠిన సాధన, కోచ్‌ల మార్గదర్శకత రిషిక విజయానికి కారణమని పేర్కొన్నారు. ప్రత్యేక కార్యక్రమంలో ఆమెను శాలువాతో సన్మానించి తదుపరి పోటీలకు శుభాకాంక్షలు తెలిపారు.

## జాతీయ జంబూరిలో రాణించిన పారమిత స్కౌట్స్ గైడ్స్ విద్యార్థులు

**సూర్య కరీంనగర్**



ఉత్తరప్రదేశ్‌లోని లక్నోలో నవంబర్ 23-29 వరకు నిర్వహించిన 19వ జాతీయ జంబూరి క్యాంపులో పారమిత ఉన్నత పాఠశాలకి చెందిన 10 మంది స్కౌట్స్, గైడ్స్ విద్యార్థులు పాల్గొన్నారు. “వికసిత్ యువ-వికసిత్ భారత్” నినాదంతో జరిగిన ఈ క్యాంప్‌లో మార్చ్‌పాస్ట్, జానపద నృత్యాలు, క్యాంప్‌క్రాఫ్ట్, డ్రాయింగ్ వంటి పలు పోటీల్లో విద్యార్థులు ప్రతిభ కనబరిచారు. వారి విజయాలను పురస్కరించుకుని పాఠశాలలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో అధినేత డా.ఇ.ప్రసాదరావు విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్లు ప్రదానం చేసి అభినందించారు.కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రసూన, రశ్మిత, అనుకర్‌రావు, వినోద్‌రావు, ప్రధానోపాధ్యాయులు ప్రశాంత్, బాలాజీ, కవిత, సమన్వ యకర్త శ్రీనాథ్, గైడ్ కెప్టెన్ రజిత తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్ తహశీల్దార్ నరేందర్‌కు సన్మానం

**సూర్య, హుజురాబాద్**

ఇటీవల బదిలీపై వచ్చిన హుజురాబాద్ తహశీల్దార్ జక్కని నరేందర్‌ను పద్మశాలి సంఘం, బిసి ఆజాద్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. హుజురాబాద్ మండల ప్రజలకు ఆయన మరిన్ని సేవలు అందించి మంచి పేరు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరి సంగెం సత్యనారాయణ, బిసి ఆజాది ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్, ఇప్పకాయల సాగర్, బోయిని సంపత్, శివమణి, శ్రీకాంత్, మాడుగుల ఓదెలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలకు పటిష్ట భద్రత

## - సమస్యాత్మక గ్రామాల పరిశీలన -శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠిన చర్యలు - సిపి గౌస్ ఆలం

**సూర్య, హుజురాబాద్/జమ్మికుంట**

హుజురాబాద్ డివిజన్ పరిధిలో మూడో విడత జరగనున్న గ్రామ పంచాయతీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్ట భద్రత ఏర్పాటు చేసినట్లు జిల్లా పోలీసు కమిషనర్ గౌస్ ఆలం అన్నారు. గురువారం హుజురాబాద్ డివిజన్‌లోని హుజురాబాద్, జమ్మికుంట, వీణవంక, ఇల్లందకుంట, సైదాపూర్ మండలాల్లో ఆయన పలు పోలింగ్ కేంద్రాలను, సమస్యాత్మక గ్రామాలను సందర్శించి తీసుకోవాల్సిన చర్యల గురించి హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి, పోలీస్ అధికారులకు పలు సూచనలు చేశారు. హుజురాబాద్ మండలంలోని చిన్న పాపయ్యపల్లి, పెద్ద పాపయ్యపల్లి గ్రామాలు, వీణవంక మండలంలోని చల్లూరు, మామిడాలపల్లి, జమ్మికుంటలోని జగ్గయ్యపేట, వల్భాపూర్, ఇల్లందకుంట మండలంలోని నాగంపేట, టేకుర్తి గ్రామాల పోలింగ్ కేంద్రాలను పరిశీలించి పోలింగ్ రోజు చేపట్టవలసిన భద్రత విషయాలను సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడవ విడత పోలింగ్ కోసం నామినేషన్ల ప్రారంభం నుండి నామినేషన్ల స్వీకరణ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు అన్నారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు వీలుగా, సిపి పలు సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద అదనపు పోలీసు బలగాలను మోహరించి, పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయనున్నట్లు స్పష్టం చేశారు.





**- శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు...**

ఎన్నికల నేపథ్యంలో పలువురు రౌడీషీటర్ల ఇళ్లకు స్వయంగా వెళ్లి ఆయన హెచ్చరించారు. ఎన్నికల్లో ఎటువంటి శాంతి భద్రతలకు విఘాతం కలిగించకూడదని, సత్ప్రవర్తనతో మెలగాలని సూచించారు. చట్టాన్ని ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చినందున, గతంలో నేర చరిత్ర ఉన్న ఎన్నికల నేరస్థులను బైండోవర్ చేస్తున్నట్లు సిపి తెలిపారు.?పోలింగ్ కేంద్రాల పరిసరాలు కవర్ అయ్యేలా సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని చర్యలు తీసుకుంటామని హామీ ఇస్తూ, ప్రజలు పోలీసులకు సహకరించాలని ఆయన కోరారు.? ఈ కార్యక్రమంలో ఆయన వెంట హుజురాబాద్ ఏసిపి వాసంశెట్టి మాధవి, సిఐలు టి. కరుణాకర్, లక్ష్మీనారాయణ, రామకృష్ణ, ఎస్ఐలు ఆవుల తిరుపతి, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు శాంతియుత వాతావరణంలో ఓటు హక్కును వినియోగించుకునేల చర్యలు

## - పెద్దమ్మ చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

**సూర్య గంభీరావుపేట**

గ్రామపంచాయితీ ఎన్నికల సందర్భంగా పెద్దమ్మ చెక్ పోస్ట్‌ను జిల్లా ఎస్ పి మహేష్ బి గీతే ఆకస్మికంగా తనిఖీ చేసి విధుల్లో ఉన్న సిబ్బందితో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈసందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సర్పంచ్ ఎన్నికలు నిర్వహించే గ్రామ పంచాయతీలకు ,వార్డులకు మూడవ విడత నామినేషన్ ప్రక్రియ ప్రారంభ కావడం జరిగిందని , నామినేషన్ ప్రక్రియకు అనుగుణంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భద్రత ఏర్పాట్లును చేయడం జరిగిందన్నారు. సర్పంచ్ ఎన్నికల సందర్భంగా జిల్లా సరిహద్దుల్లో చెక్



పోస్ట్ లు ఏర్పాటు చేసి 24/7 పర్యవేక్షణ కొనసాగిస్తు అక్రమ మద్యం,డబ్బు రవాణాలను అడ్డుకునేందుకు ప్రతీ వాహనాన్ని చెక్‌పోస్టుల వద్ద క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నట్లు చెప్పారు. ప్రజలు శాంతియుత వాతావరణంలో తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా పోలీసు యంత్రంగం పకడ్బందీ చర్యలు చేపడుతుందని, దీనిలో భాగంగా పోలీస్ సిబ్బంది గ్రామాలను తరచూ సందర్శిస్తూ ఎన్నికలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తున్నమని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లగించిన వారిపై ఇప్పటికే ఒక కేసు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలో అక్రమ మద్యం తయారీ, రవాణా, విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి బెల్ట్‌షాపులపై ఆకస్మిక దాడులు నిర్వహించగా, 20 కేసుల్లో 209 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకోవడం జరిగిందని,శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా 158 కేసుల్లో 657 మందిని బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఎస్పీ వెంట సి.ఐ శ్రీనివాస్,ఎస్.ఐ, అనిల్ సిబ్బంది ఉన్నారు.

# గడీల పాలనను బద్దలు కొట్టి.. ప్రజా పాలన మొదలుపెట్టాం...

## -రామగుండంలో రూ.1000 కోట్లతో అభివృద్ధి పనులు -పాలకుర్తిలో రూ.450 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్

## -రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

తెలంగాణ రాష్ట్రంలో గడీల పాలనను బద్దలు కొట్టి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రజా పాలన మొదలుపెట్టామని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ స్పష్టం చేశారు. ఈ మేరకు గురువారం రాత్రి ఇక్కడి ప్రధాన చౌరస్తాలో 'రైజింగ్ రామగుండం' పేరుతో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ను కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో పాటు, మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అన్ని వర్గాల వ్యాపారస్తులు, కుల సంఘాలు, స్వచ్ఛంద సంఘాలు, ప్రజలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ తాను ఎమ్మెల్యేగా గెలిచిన రెండేళ్ల కాలంలో ఇప్పటికే ఇక్కడ 1000 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందనే విషయాన్ని గర్వంగా చెబుతున్నట్లు తెలిపారు. పారిశ్రామిక అభివృద్ధిలో భాగంగా 800 మెగావాట్ల పవర్ ప్లాంట్, 500 మెగావాట్ల పంప్డ స్టోరేజ్ ప్లాంట్లకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. అస్తమానం కాంగ్రెస్ పార్టీ



ప్రభుత్వంపై నిందలు వేసే బీఆర్ఎస్ పార్టీ రూ.8 లక్షల కోట్ల అప్పులు చేసి రాష్ట్ర ప్రజలను నట్టేట ముంచినా.. కాంగ్రెస్ ప్రభుత్వ ఆలోచన విధానంతో రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. కమిషన్ లకు కక్కుర్తి పడే బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఇక్కడ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామంటే నిందలు వేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వనరులు లేని యాదాద్రిలో పవర్ ప్లాంట్ పెట్టి కమిషన్ లు దండుకున్న బీఆర్ఎస్ నాయకులు పవర్ ప్రాజెక్టులపై మాట్లాడే అర్హతలు లేదని స్పష్టం చేశారు. రామగుండంలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టును కట్టిన దివంగత నేత రాజశేఖర్ రెడ్డి ఇక్కడి రైతులకు మూడు పంటలకు సాగునీటితో పాటు తాగునీరు అందించారని గుర్తు చేశారు. బీఆర్ఎస్ కట్టించిన మేడిగడ్డ, కాళేశ్వరం, సుందిళ్ల, అన్నారం ప్రాజెక్ట్ లు పంటల సాగుకు పనికిరాకుండా పోయాయనే విషయాన్ని ప్రజలు గుర్తించాలని కోరారు. పాలకుర్తిలో రూ.450 కోట్లతో లిఫ్ట్ ఇరిగేషన్ పనులు త్వరలో చేపట్టడం జరుగుతుందని చెప్పారు. బడుగు బలహీన వర్గాలకు నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళను ఇచ్చేందుకు శ్రీకారం చుట్టామన్నారు. ఇదే క్రమంలో ఇక్కడున్న ట్రాన్స్ జెండర్స్ కు రూ.5 లక్షలు ఇచ్చి ఇల్లు కట్టిస్తామని హామీ ఇచ్చారు. ఇంకా ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతుల రాజేష్, మహంకాళి స్వామి, కాల్వ లింగస్వామి, డాక్టర్ అనిల్ కుమార్, పాతపల్లి ఎల్లయ్య తదితలతో పాటు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వివిధ సంఘాల ముఖ్య నేతలు, ప్రజలు వేల సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రామపంచాయతీ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి

## - కలెక్టర్ బి సత్య ప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

జిల్లాలో గ్రామపంచాయతీ ఎన్నికలను ఎలాంటి లోపాలు లేకుండా సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ సిబ్బంది మూడవ రాండమైజేషన్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ గురువారం జనరల్ అబ్జర్వర్ రమేష్ తో కలిసి మూడవ రాండమైజేషన్ ప్రక్రియ నిర్వహించారు.ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా సాగాలనే ఉద్దేశంతో ఈ రాండమైజేషన్ చేపట్టినట్లుగా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, జిల్లా నోడల్ అధికారులు రఘువరన్, మదన్మోహన్, రేవంత్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.




# సీపీఐ బలపరిచే అభ్యర్థులను గెలిపించండి

## - మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి పిలుపు

**సూర్య కరీంనగర్**

జనహితమే లక్ష్యంగా పనిచేసే సీపీఐ అభ్యర్థులను సర్పంచులు, వార్డు సభ్యులుగా గెలిపించాలని సీపీఐ సీనియర్ జాతీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు.సీపీఐ జిల్లా కార్యాలయం బద్దం ఎల్లారెడ్డి భవన్‌లో బోయిని తిరుపతి అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ%-%కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూస్థానిక సంస్థల ఎన్నికలు జరగకపోవడంతో కేంద్ర నిధులు నిలిచిపోయి అభివృద్ధి మందగించిందని, ఇప్పుడు జరుగుతున్న ఎన్నికల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండి కష్టాల్లోకి దిగి పనిచేసే కమ్యూనిస్టు అభ్యర్థులకు పట్టం కట్టాలని పేర్కొన్నారు.మద్యం, డబ్బు వంటి ప్రలోభాలకు లోనుకాకుండా నిజాయితీ గల ప్రజా సేవకులను గెలిపించాలని, కమ్యూనిస్టులే ప్రజల సమస్యల వద్ద నిలబడే పార్టీ అని అన్నారు.జిల్లాలో అనేక చోట్ల సీపీఐ బలపరిచే అభ్యర్థులు పోటీ చేస్తున్నారని, వారిని విజయం దిశగా తీసుకెళ్లేందుకు శక్తివంచన లేకుండా కృషి చేయాలని జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.సమావేశంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పొనగంటి కేదారి, అందె స్వామి, కార్యవర్గ సభ్యులు కసిరెడ్డి సురేందర్ రెడ్డి, నాగెల్లి లక్ష్మారెడ్డి, బోయిని అశోక్, గూడెం లక్ష్మి, పిట్టల సమ్మయ్య పాల్గొన్నారు.

# నేడు తనుగుల చెక్ డాం వద్ద నిజ నిర్ధారణ కమిటీ విచారణ

**సూర్య జమ్మికుంట**

మానేరు నదిపై జమ్మికుంట మండలం, తనుగుల గ్రామం వద్ద 23 కోట్ల ఖర్చుతో నిర్మించిన చెక్ డ్యాం నవంబర్ 21 రాత్రి ధ్వంసం అయినా ఘటనపై నిజనిర్ధారణ కమిటీ సభ్యులు శుక్రవారం విచారణ జరపన్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ జరపి నిజానిజాలు ప్రజలకు తెలియజేయడానికి తగిన చర్యలను ప్రభుత్వానికి సూచించడానికి తెలంగాణ జలవనరుల అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ వి.ప్రకాశ్ సారథ్యంలో మేధావులు, ఇంజినీర్లు,జర్నలిస్టులు తనుగుల చెక్ డ్యామ్ ను సందర్శించి మీడియా తో తమ అభిప్రాయాలను పంచుకోవాలని భావిస్తున్నారు. నిజనిర్ధారణ కమిటీలో అంబేద్కర్ ఓపెన్ యునివర్సిటి మాజీ విసి ప్రొఫెసర్ సీతారామారావు హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ రాఘవరెడ్డి విశ్రాంత సూపరింటెండింగ్ ఇంజనీర్, దామోదర్ రెడ్డి సాగునీటి శాఖ. విశ్రాంత ఇంజనీర్ టి. వెంకటేశం, దేశ్ పాండే సీనియర్ జర్నలిస్ట్, పిట్టల రవీందర్ ఏర్రోజు శ్రీనివాస్ , మల్లోజుల విజయానంద్, , సీనియర్ జర్నలిస్టు బుచ్చన్న శంకర్, తదితరులున్నారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికల కోడ్‌పై ప్రజలకు అవగాహన సదస్సు

**- స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకునేలా ఏర్పాట్లు**

**- గ్రామ పంచాయతీ ఎన్నికలలో పటిష్ట బందోబస్తు - పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి**

**సూర్య ముత్తారం**

గ్రామపంచాయతీ ఎన్నికల కోడ్ పై ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన ముత్తారం ఎస్సై రవికుమార్. రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకోవాలని, పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు ముందస్తు భద్రత చర్యలలో భాగంగా ముత్తారం పోలీస్ ఆధ్వర్యంలో ఖమ్మంపల్లి, ఓడేడు, అడవి శ్రీరాంపూర్, కేశనపల్లి గ్రామాలలో ఎన్నికల కోడ్ పై అవగాహన కార్యక్రమం. ఈ కార్యక్రమాన్ని ముత్తారం ఎస్ ఐ రవి కుమార్, సిబ్బంది తో కలిసి గ్రామాల వారీగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పెద్దపల్లి డీసీపీ బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్, మంథని సీఐ బి. రాజు ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలు, అభ్యర్థులు, పార్టీ ప్రతినిధులకు యువతకు ప్రత్యేకంగా ఎన్నికల నిబంధనల, మార్గదర్శకాలు వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా ఎటువంటి ఆరోపణలకు, గొడవలకు, అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ఎన్నికలు జరగాలని దానికి అందరూ



పోలీస్ వారికీ సహకరించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అమలు చేస్తూ, ప్రచారాల సమయంలో, పోలింగ్ ను ముందురోజు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పెద్దపల్లి జోన్ పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీల వాటి ఎన్నికల షెడ్యూల్ ప్రకారం పటిష్టమైన బందోబస్తులు నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల సమయంలో పాటించాల్సిన నిబంధనలు, నిషేధిత చర్యలు, డబ్బు, మద్యం పంపిణీ, బెదిరింపులు, పోలింగ్ బూత్ ల వద్ద ప్రభావం చూపే చర్యలు, సామాజిక మాధ్యమాల దుర్వినియోగం వంటి అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు. ఎలాంటి అక్రమ చట్ట వ్యతిరేకమైన, ఎన్నికల ఉల్లంఘన చర్యలు జరిగిన వెంటనే డయాల్ 100, స్థానిక పోలీస్ కు సమాచారం ఇవ్వాలని ప్రజలకు తెలిపారు. ఎవ్వరు కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకుని దాడులకు గొడవలకు పాల్పడడం చేయకూడదు అన్నారు. అభ్యర్థులు, మద్దతుదారులు శాంతి భద్రతలను కాపాడుతూ ఎన్నికల చట్టాలను గౌరవించాలి అని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో అల్లర్లు, హింసాత్మక చర్యలు, ప్రతిష్టాభంగ ప్రచారాలు చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఇతరుల మనోభావాలను దెబ్బ తీసేలా సోషల్ మీడియాలో ప్రసారం చేస్తే కేసులు నమోదు చేస్తామని, సోషల్ మీడియా ద్వారా హానికరమైన ఉద్రిక్తతలకు దారి తీసే పోస్టులు షేర్ చేసిన కూడా బాధ్యులపై చర్యలు తప్పవన్నారు. రాత్రి వేళలో గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించవద్దని, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ వెంట గోదావరిఖని ఏసీపీ ఎం. రమేష్, మంథని సీఐ బి. రాజు, ముత్తారం ఎస్ఐ రవి కుమార్, సిబ్బంది, ప్రజల అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నోడల్ అధికారులు సమన్వయంతో ఎన్నికల విధులను నిర్వహించాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



ఎన్నికల విధులు కేటాయించిన నోడల్ అధికారులు పూర్తి అవగాహనతో, సమన్వయంతో పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, అధికారులను ఆదేశించారు. గురువారం ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. రమేష్ జిల్లా నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఆయా విభాగాలకు చెందిన నోడల్ అధికారులకు తగు సూచనలు చేస్తూ, సమన్వయంతో విధుల నిర్వహణ చేపట్టాల్సిన బాధ్యతాయుత పనులను తెలియజేశారు. జిల్లా నోడల్ అధికారులు ఎన్నికల విధులను పారదర్శకంగా, జవాబు దారితనంతో మరియు అంకితభావంతో పనిచేయాలన్నారు. అలాగే మొదటి విడత ఎన్నికలు జరిగే 7 మండలాల ఎంపిడివోలకు ఎన్నికల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలని, పోలింగ్ కేంద్రాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఈ సమావేశంలో డిపివో రఘువరన్, జిల్లా నోడల్ అధికారులు, ఎంపిడివోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

**-స్కానింగ్ సెంటర్లు తనిఖీ చేసిన డిప్యూటీ డీ ఏం హెచ్ ఓ**

**సూర్య జగిత్యాల అర్బన్**



గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ చేసి పుట్టే పసి పాప ఆడపిల్ల నా మగ పిల్ల వాడా అని చెప్పడం చట్ట రీత్యా నేరమని మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయ న పలు స్కానింగ్ సెంటర్లను, ఆసుపత్రులను తనిఖీ చేశారు. ఈ సంద ర్భంగా స్కానింగ్ సెంటర్లలో పేషంట్ల సౌలభ్యం కోసం కనీస వసతులు , వెంటి లేషన్ సౌకర్యం ,వెయిటింగ్ హాల్ , నిబంధనల ప్రకారం ఉన్నాయా అని చూశారు.స్కానింగ్ మిషన్స్ డాక్టర్ల అర్హత ధ్రువీక రణ పత్రాలు దరఖాస్తు చేసుకున్న విధంగానే ఉన్నాయా అని సరిపోల్చారు. నిబంధనలకు లోబడి లింగ నిర్ధారణ చేసేటప్పుడు పేషంట్లకు కనపడే విధంగా ఇక్కడ లింగ నిర్ధారణ చేయబడదు - లింగ నిర్ధారణ చేసినచో కఠిన చర్యలు తీసుకోబ డతాయి అను ఫ్లెక్సీ బోర్డులు , ఫోం బోర్డులు ఏర్పాటు చేయవలెనని డాక్టర్ జైపాల్ రెడ్డి తెలిపారు. ఈ నిబంధనలు అతిక్రమించి లింగ నిర్ధారణ చేసినచో జరిమానా విధించబడడమే కాకుండా గర్భిణీ మినహా ప్రోత్సహిం చిన వారిపై కూడా జరిమానా మూడు నెలల జైలు శిక్ష కూడా ఉంటుం దని, వైద్యుల యొక్క రిజిస్ట్రేషన్ కూడా రద్దుపరిచబడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెల్త్ ఎడ్యుకేటర్స్ కటుకం భూమేశ్వర్, తరాల శంకర్, హెచ్ ఈ ఓ రాజేశం పాల్గొన్నారు.

## మొబైల్ ఎక్స్ రే లతో క్షయ నివారణ మరింత సులభం

**- జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్**

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



మొబైల్ ఎక్సరే మిషన్ తో క్షయ నివారణ మరింత సులభతరం అవుతుం దని జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ అన్నారు. నూతనంగా జిల్లాకు వచ్చిన మొబైల్ ఎక్స్ రే ను గురువారం జిల్లా క్షయ నివారణ అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ తో కలిసి ఆవిష్కరించారు.. టీబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో నిర్వహించే ప్రత్యేక క్యాంపు లలో ఈ మిషన్ ద్వారా ఎక్స్ రే లను తీసి వెంటనే టీబి వ్యాధిగ్రస్తులను గుర్తించడం సులువు అవుతుందన్నారు.. దీనితో ఏ సి ఎఫ్ క్యాంపు లలో క్షయ నివారణ సులువుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, జిల్లా ఇమ్మైజేషన్ అధికారి డాక్టర్ ఏ శ్రీనివాస్ , ఎన్ హెచ్ ఎం డిపిఓ రవీందర్ , సీనియర్ టీబీ ట్రీట్మెంట్ సూపర్వైజర్లు శ్రీనివాస్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## వాల్మీకి ఆవాసంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




వాల్మీకి ఆవాసం సేవా భారతి ఆధ్వర్యంలో ఉచిత కంప్యూటర్ శిక్షణను ప్రారంభించారు. కామర్స్ లో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులకు టాలి జిఎస్టి కోర్సులో ఉచిత శిక్షణను గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జాడి నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు కొత్త కోర్సుల్లో శిక్షణ పొంది జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. వాల్మీకి ఆవాసం ఆధ్వర్యంలో గత వేసవికాలం నుండి సుమారు 200 మంది విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇచ్చి వారికి సర్టిఫికెట్లు అందజేయడం జరిగిందన్నారు. అకౌంట్స్ రంగంలో ఉపాధి పొందేందుకు వీలుగా కామర్స్ విద్యార్థులకు అత్యంత ఖర్చుతో కూడిన టాలీ జిఎస్టి కోర్సులో ఉచితంగా శిక్షణ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ శిక్షణ ను విద్యార్థులు ఉపయోగించుకుని వివిధ రంగాలలో ఉపాధి అవకాశాలు మెరుగు పరుచుకోవాలని సూచించారు. ఆర్ఎస్ఎస్ అనుబంధ సంస్థ సేవా భారతి ఆధ్వర్యంలో దేశంలో సుమారు రెండు లక్షల సేవా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఇందులో భాగంగా జగిత్యాల పట్టణంలో వాల్మీకి ఆవాసం, ఉచిత కుట్టు శిక్షణ కేంద్రం, కంప్యూటర్ శిక్షణ కేంద్రం, ట్యూషన్ సెంటర్స్ ను నిర్వహించడం జరుగుతుందన్నారు. సమాజంలోని దాతల సహకారంతో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకి ఆవాసం అధ్యక్ష, కార్యదర్శులు జిడిగే పురుషోత్తం, మదన్మోహన్రావు, అశోకరావు, మధుకర్, కైలాసం, బెక్కం మల్లేశం, సత్యం, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## కొణిజేటి రోశయ్య వర్ధంతి

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి కొణిజెటి రోశయ్య వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కొణిజేటి రోశయ్య చిత్రపటానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రోశయ్య సేవలను కొనియాడారు. కార్యక్రమంలో డిఆర్ఓ వెంకటేశ్వర్లు, ఏవో సుధాకర్, జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## భారత్‌ను విశ్వగురు దిశగా నడిపించడం ఏబీవీపీ లక్ష్యం

**-రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్**

**సూర్య కరీంనగర్**



అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కరీంనగర్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక VHP కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మల్యాల రాకేష్ మాట్లాడారు. నవంబర్ 28-30 తేదీల్లో ఉత్తరాఖండ్, డెహ్రాడూన్‌లో జరిగిన ABVP 71వ జాతీయ మహాసభల్లో దేశవ్యాప్తంగా 2000 మంది ప్రతినిధులు పాల్గొన్నట్టు తెలిపారు. విద్యారంగ సమస్యలు, సామాజిక మార్పులు, Gen-Z తరానికి అవసరమైన మార్గదర్శక చర్యలపై కీలక తీర్మానాలు జరిగాయని చెప్పారు.సంస్కృతి-సాంప్రదాయాల పరిరక్షణ, జాతీయవాద భావాల పెంపు, అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా సమాజంలో అసమానతల నిర్మూలన కోసం ఏబీవీపీ కృషి చేస్తోందని రాకేష్ అన్నారు. 72వ జాతీయ మహాసభలను తెలంగాణలో నిర్వహించనున్నట్టు వెల్లడించారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగ సమస్యలు, ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్‌లు, వసతి-విద్యా నాణ్యత వంటి అంశాలను వెంటనే పరిష్కరించాలంటూ డిమాండ్ చేశారు. లేకపోతే ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో పూసాల విష్ణు, చిప్ప యోగేష్, వంశీ, శివ, ఆకాష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ విజయోత్సవ సభలను వెంటనే నిలిపివేయాల

**-మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్**

**సూర్య కరీంనగర్**



పంచాయతీ ఎన్నికల నియమావళి అమల్లో ఉన్న సమయంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న విజయోత్సవ సభలను వెంటనే నిలిపివేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషన్‌ను చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండి ఎన్నికల కోడ్ ఉల్లంఘించడం సిగ్గుచేటు అన్నారు.చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ హుస్నాబాద్ విజయోత్సవ సభకు గ్రామీణ ప్రజలు, స్కూల్ పిల్లలను తరలించడం తీవ్రంగా తప్పుబట్టారు. ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా విజయోత్సవాలు పెట్టుకోవడం హాస్యాస్పదమని వ్యాఖ్యానించారు. ఈ విషయంపై బీఆర్ఎస్ ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో తిరుమల్ రావు, విజేందర్ రెడ్డి, తిరుపతి, సత్తినేని శ్రీనివాస్, నవీన్ రావు, చొప్పదండి మండల నేతలు పాల్గొన్నారు.

# ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

## - పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి

సూర్య, సెంటినరీ కాలనీ




ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని పెద్దపల్లి డీసీపీ బి. రామ్ రెడ్డి హెచ్చరించారు. రామగిరి పోలీస్ ఆధ్వర్యంలో కల్వచర్ల, పన్నూరు, రత్నాపూర్, నాగేపల్లి, బేగంపేట, రాజాపూర్, బుధవారంపేట(రామయపల్లి) గ్రామాల్లో ఎన్నికల ప్రవర్తనా నియమావళి (ఎన్నికల కోడ్)పై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో పెద్దపల్లి డిసిపి బి.రామ్ రెడ్డి, గోదావరిఖని ఏసిపి మడత రమేష్ తో కలిసి ప్రజలు, అభ్యర్థులు, పార్టీ ప్రతినిధులకు యువతకు ప్రత్యేకంగా ఎన్నికల నిబంధనలు, మార్గదర్శకాలు వివరించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పెద్దపల్లి డిసిపి బి.రామ్ రెడ్డి మాట్లాడుతూ రాబోయే గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రజలందరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుత వాతావరణంలో వినియోగించుకునేలా పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించుకోవాలని సూచించారు. ఎన్నికల సందర్భంగా ఎటువంటి ఆరోపణలకు, గొడవలకు, అవాంఛనీయ ఘటనలకు ఆస్కారం లేకుండా ఎన్నికలు జరగాలని, దానికి అందరూ పోలీసులు సహకరించాలని సూచించారు. ఎన్నికల కమిషన్ నిబంధనలను అమలు చేస్తూ ప్రచారాలు సమయంలో, పోలింగ్ కు ముందు రోజు, పోలింగ్ రోజు, ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. పెద్దపల్లి జోన్ పరిధిలోని అన్ని గ్రామ పంచాయితీల వాటి ఎన్నికల షెడ్యూల్ ప్రకారం పటిష్టమైన బందోబస్తులు నిర్వహించడం జరుగుతుందని, ఎన్నికల సమయంలో పాటించాల్సిన నిబంధనలు, నిషేధిత చర్యలు, డబ్బు/మద్యం పంపిణీ, బెదిరింపులు, పోలింగ్ బూత్‌ల వద్ద ప్రభావం చూపే చర్యలు, సామాజిక మాధ్యమాల దుర్వినియోగం వంటి అంశాలపై స్పష్టమైన సూచనలు చేశారు. ఎలాంటి అక్రమ చట్టవ్యతిరేకమైన, ఎన్నికల ఉల్లంఘన చర్యలు జరిగిన వెంటనే డయల్ 100, స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ఎవ్వరు కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకుని దాడులకు గొడవలకు పాల్పడడం చేయకూడదు అన్నారు. అభ్యర్థులు, మద్దతుదారులు శాంతి భద్రతలను కాపాడుతూ ఎన్నికల చట్టాలను గౌరవించాలి అని హెచ్చరించారు. ఎన్నికల సమయంలో అల్లర్లు, హింసాత్మక చర్యలు, ప్రతిష్టాభంగ ప్రచారాలు చేస్తే కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున ఇతరుల మనోభావాలను దెబ్బ తీసేలా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తే కేసులు నమోదు చేస్తామని, సోషల్ మీడియా ద్వారా హానికరమైన ఉద్రిక్తతలకు దారి తీసే పోస్టులు షేర్ చేసిన కూడా బాధ్యులపై చర్యలు తప్పవన్నారు. రాత్రి వేళలో గ్రామాల్లో బెల్ట్ షాపులు నిర్వహించవద్దని, నిబంధనలకు విరుద్ధంగా నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మంథని సీఐ బి. రాజు గౌడ్, రామగిరి ఎస్సైలు తాడవేని శ్రీనివాస్,పురుషోత్తం దివ్య పాల్గొన్నారు.

# 2300 మెగావాట్ల సోలార్, థర్మల్ ప్రాజెక్టుల నిర్మాణానికి రాజస్థాన్ క్యాబినెట్ ఆమోదం

## - రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లుతో రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి హీరాలాల్ నగర్

సూర్య, సెంటినరీ కాలనీ



సింగరేణి సంస్థతో కలిసి రాజస్థాన్ రాజ్య విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ 2,300 మెగావాట్ల విద్యుత్ ప్లాంట్ల (1500 మెగావాట్ల సోలార్, 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ల) నిర్మాణానికి రాజస్థాన్ ప్రభుత్వ క్యాబినేట్ ఇటీవల ఆమోదం తెలిపిందని రాజస్థాన్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి హీరాలాల్ నగర్ పేర్కొన్నారు. హైదరాబాద్ లోని ప్రజా భవన్‌లో ఆయన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఇంధన శాఖ మంత్రి భట్టి విక్రమార్క మల్లుని గురువారం కలిసి ఈ మేరకు ఒక లేఖను అందించి ఉమ్మడి విద్యుత్ ప్రాజెక్టులపై చర్చించారు. సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ తో కలిసి తమ రాష్ట్ర విద్యుత్ ఉత్పాదన్ నిగం లిమిటెడ్ వారు 1500 మెగావాట్ల సోలార్ విద్యుత్, 800 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ఉత్పాదన కోసం ఒప్పందం కుదుర్చుకున్నారని, దీనికి తమ రాష్ట్ర ప్రభుత్వ క్యాబినెట్ అనుమతి మంజూరు చేసిందన్నారు. రెండు రాష్ట్రాల విద్యుత్ అవసరాలకు ఈ కొత్త ప్రాజెక్టులు ఎంతో దోహదపడనున్నాయని కనుక వాటిని త్వరగా పూర్తి చేయాలన్న ఉద్దేశంతో తమ రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ ఆమోదాన్ని వెంటనే మంజూరు చేసిందని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా తొలిసారిగా ఇతర రాష్ట్రమైన రాజస్థాన్ ఒప్పందం కుదుర్చుకుందని ఈ తరహా లో ఇతర రాష్ట్రాలతో కూడా గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ఏర్పాటుకు సన్నాహాలు జరుపుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాజస్థాన్ కాలూరామ్, ప్రమోద్ శర్మ, సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ ఈడీ చిరంజీవి, జీఎం (కో-ఆర్డినేషన్)తాడబోయిన శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## శాతవాహన బాలికల వసతి గృహంలో ఆరోగ్య శిబిరం

సూర్య కరీంనగర్



శాతవాహన విశ్వవిద్యాలయ ప్రాంగణంలోని అన్యోన్య బాలికల వసతి గృహంలో రెనే హాస్పిటల్, రజిని ఫెర్టిలిటీ సెంటర్ సౌజన్యంతో ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్ మెగా ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యంగా ఉంటే వారు చదువుపై శ్రద్ధ పెట్టగలరని తద్వారా మంచి మార్కులు సాధించుకొని ఉన్నత ఉద్యోగాలు సంపాదించుకోవచ్చని ప్రస్తుత కాలంలో ఆరోగ్యమే మహాభాగ్యం అని విషయాన్ని చాలా బాగా గుర్తుపెట్టు కోవాలని ముఖ్యంగా విద్యార్థినులు సమతుల్యమైన ఆహారం తీసుకోకపోవడం వల్ల ఆరోగ్యం దెబ్బతిని వ్యాధులు వచ్చే అవకాశం ఉందని తమ పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలని సౌకర్యాల కల్పనలో తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య జాస్తి రవికుమార్ వసతి గృహంలో చికిత్స గదిని ప్రారంభించారు. గైనకాలజిస్ట్ డాక్టర్ రజనీ ప్రియ దర్శిని మాట్లాడుతూ ప్రతి విద్యార్థినులు మూడు నెలలకు ఒకసారి తమ ఆరోగ్యాన్ని చెక్ చేసుకోవాలని తమ ఆహారంలో పళ్లకు ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. 450 మంది విద్యార్థినులకు పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రెనీ హాస్పిటల్ కు చెందిన జనరల్ ఫిజీషియన్ డా.సుస్మిత, పవన్ ప్రసాద్, సోనాలిక, శ్రీవాణి విశ్వవిద్యాలయ ఓఎస్డి టు వి సి డాక్టర్ హరికాంత్, డాక్టర్ సరసిజ, సైన్స్ కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ రమాకాంత్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సి పల్ డాక్టర్ సూరేపల్లి సుజాత, చీఫ్ వార్డెన్ డాక్టర్ నజిముద్దీన్ మునావర్, వార్డెన్లు డాక్టర్ కిరణ్, డాక్టర్ కృష్ణ కుమార్, సావిత్రి, సంధ్య విద్యార్థినులు పాల్గొన్నారు.

## కేంద్రం రాజ్యాంగ ఉల్లంఘనకు పాల్పడుతుంది

### - సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి

సూర్య సిరిసిల్ల టౌన్




కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ ఉల్లం ఘన, పౌర హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్నాయని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి అన్నారు.సిరిసిల్ల సిపిఐ కార్మిక భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంస్థలు ప్రైవేటీకరణ చేస్తూ కార్మికుల హక్కులను కాలరాస్తుందని అన్నారు.శాంతి భద్రతల ఉల్లంఘన చేస్తూ మావోయిస్టులను సరెండర్ లేదా ఎన్ కౌంటర్ చేస్తామని బెదిరిస్తున్నారని అన్నారు. ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలంగాణ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.నేటి సమాజంలో ప్రజా సేవకులు కనుమరుగవుతున్నారని డబ్బు ఉన్నవాళ్లే పోటీకి వస్తున్నారని,ప్రజల మధ్య ఉంటూ ప్రజా సమస్యని అవగతం చేసు కున్న అభ్యర్థులను మాత్రమే ఈ ఎన్నికల్లో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. స్వచ్ఛమైన సుపరిపాలన అందించే వారిని గెలిపించాలన్నారు. ఈ విలేక రుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి మంద సుదర్శన్,జిల్లా కార్యవర్గ సభ్యులు కదారి రాములు, కౌన్సిల్ సభ్యులు వద్దేపల్లి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## దాచారం స్కూల్లో హౌస్ డ్రెస్సెస్, షూస్ పంపిణీ

సూర్య, ఇల్లంతకుంట



మండలం లోని దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు హౌస్ డ్రెస్సెస్, షూష్ లను ఐఏఆర్ఇ కాలేజీ హైదరాబాద్ ఎన్‌జిఓ వారు అందజేయగా ప్రధానోపాధ్యాయురాలు రాణి చేతుల మీదుగా గురువారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రెసిడెంట్ చారీతార్త,అఖిల్, ఉపాధ్యాయులు తూముకుంట నరేందర్ రెడ్డి, శ్రీను, ఆనంద్, శ్రీనివాస్, దావీద్, సురేష్, సంజీవ్, శ్రవణ్ పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యులు మందలించారని యువకుడి బలవన్మరణం

సూర్య పెగడపల్లి



పని చేసుకుని బతకాలని కుటుంబ సభ్యులు మందలించడంతో మనస్థాపానికి గురై యువకుడు ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడిన ఘటన మండలంలో చోటు చేసుకుంది.ఎస్సై కిరణ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని రాములపల్లి గ్రామానికి చెందిన నీలం అరవింద్ (23)అనే యువకుడు బిటెక్ పూర్తి చేసి జాబ్ అన్వేషణలో ఉండగా ఏదైనా పని చేసుకుని బతకాలని కుటుంబ సభ్యులు మందలించడంతో మనస్థాపానికి గురైన అరవింద్ తన ఇంట్లో ఉరి వేసుకోగా కోన ఊపిరితో ఉన్న అరవింద్‌ను కుటుంబ సభ్యులు జిల్లా ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మరణించాడని మృతుడి తండ్రి నీలం రమేష్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

## రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు జిల్లా జట్టు

సూర్య సిరిసిల్ల టౌన్



రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలకు రాజన్న సిరిసిల్ల జిల్లా కబడ్డీ అసోసియేషన్ ఆధ్వర్యంలో బాలుర జట్లు పాల్గొననున్నాయి.మహబూబ్ నగర్ జిల్లాలో నేటి నుండి జరిగే 51వ రాష్ట్రస్థాయి జూనియర్ కబడ్డీ పోటీలలో రాజన్న సిరిసిల్ల జిల్లా జట్టు పాల్గొనడం జరుగుతుందని జిల్లా కబడ్డీ అసోసియేషన్ వారు తెలిపారు.ఇందులో భాగంగా గురువారం రోజున క్యాంప్ ముగింపు సమావేశంలో ముఖ్యఅతిథిగా మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప తిరుపతి రెడ్డి,కబడ్డీ అసోసియేషన్ ఉపాధ్యక్షులు బొడ్డు రాములు,సెక్రెటరీ సింగారం తిరుపతి,కోశాధికారి దేవత ప్రభాకర్,జాయింట్ సెక్రెటరీ ముస్తఫా,సిరిసిల్ల మండల అధ్యక్షుల, కార్యదర్శిలు బొడ్డు నారాయణ,మదన్‌లు పాల్గొన్నారు.

## మాలల హక్కులకై ఏకం కావాలి...

### - రాష్ట్ర జేపీసీ చైర్మన్ మందాల భాస్కర్

సూర్య సిరిసిల్ల టౌన్



మాలలకు ఎలాంటి రిజర్వేషన్లు రాకుండా మాల సామాజిక వర్గాన్ని బొంద పెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేశాడని మాల మహానాడు రాష్ట్ర జేఏసీ చైర్మన్ మందాల భాస్కర్ ఆరోపించారు.మాల మహానాడు రాష్ట్ర జేఏసీ నాయకులు గురువారం సిరిసిల్లలో పర్యటించారు. స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిం చారు.అనంతరం మందాల భాస్కర్ మాట్లాడుతూ శాతవాహన యూనివర్సి టీ వైస్ ఛాన్స్ లర్ నుండి మొదలుకొని ఆర్టీసీ వెయ్యి ఉద్యోగాలకు మాల లకు కేవలం 25 మాత్రమే దక్కాయని అన్నారు. మాలలకు రిజర్వేషన్ రాకుండా చేసిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. శాసనసభలో ప్రాతి నిథ్యం వహిస్తున్న వివేక్ వెంకటస్వామి,గడ్డం ప్రసాద్,అద్దంకి దయాకర్ రావు,బట్టి విక్రమార్క లు మాలలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. మాలల రిజర్వేషన్ హక్కుల సాధన కోసం మనమంతా ఒక్కటి కావలసిన సమయం ఆసన్నమైనదని అన్నారు. ప్రతి ఉద్యమంలో మాలల పాత్ర అమో ఘమైనదని ప్రాతినిథ్యం మాత్రం లేదన్నారు.వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి వచ్చిందని మాలలకు రిజర్వేషన్ పోయిందన్నారు.బీసీ,ఎస్సీ రిజర్వే షన్ అమలు చేయడంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విఫలమయ్యారని రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టేందుకు ప్రతి మాల సమాజం ముందుకు రావాలని భాస్కర్ పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మాల మహానాడు జేఏసీ చైర్మన్ చెరుకు రామచంద్రం హైదరాబాద్ అధ్యక్షులు బాలకిషన్ శ్రీనివాస్,మాల మహానాడు జిల్లా నాయకులు తుంగ శివరాజ్, జక్కుల యాదగిరి,పాటి కుమార్, నాగయ్య, యాదగిరి, నాగరాజు, భాస్కర్, రాజు పాల్గొన్నారు.


# రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద ఎంతమంది కైనా ఆర్థిక సాయం అందిస్తాం

- సీనియర్ అధికారులతో ఇంటర్వ్యూ బోర్డును ఏర్పాటు చేస్తాం -సమాజం పట్ల బాధ్యతగా ఉండాలి

- మెయిన్స్ కు ఎంపికైన 50 మందికి లక్ష రూపాయలు చొప్పున ఆర్థిక సాయం - అందించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

**సూర్య, సెంటినరీ కాలనీ 04 :**
రాజీవ్ గాంధీ సివిల్స్ అభయహస్తం పథకం కింద సివిల్ సర్వీసెస్ మెయిన్స్, ఇంటర్వ్యూ లకు ఎంతమంది ఎంపికైనా ఆర్థిక సహాయం అందిస్తాం అని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం సాయంత్రం ఆయన ప్రజా భవన్ లో యూపీఎస్సీ ఇంటర్వ్యూ కు ఎంపికైన 50 మందికి చెక్కులు అందించిన అనంతరం ప్రసంగించారు. సివిల్ సర్వీసుల్లో విజయం సాధించి రాష్ట్రానికి, దేశానికి సేవ చేయాలని తపిస్తున్న అందరికీ అభినందనలని డిప్యూటీ సీఎం అన్నారు. రాష్ట్రం నుంచి ఎంత మంది ఎక్కువ ఎంపిక అయితే రాష్ట్రానికి అంత మంచిదని భావించి ఆర్థికంగా ప్రోత్సహిస్తున్న ట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. అపారమైన మేధస్సు ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులతో సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో ఎంపిక కాలేకపోతున్నారన్న సమాచారం తెలుసుకొని ఆ ఇబ్బందులు తీర్చేందుకు సింగరేణి ఆధ్వర్యంలో రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకాన్ని తీసుకువచ్చామని డిప్యూటీ సీఎం వివరించారు. మెయిన్స్ కు ఎంపికైన వారికి లక్ష రూపాయలు ఆ తర్వాత ఇంటర్వ్యూకు ఎంపికైన వారికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం తో పాటు ఢిల్లీలో వసతి సౌకర్యం కల్పిస్తున్నట్లు వివరించారు.

ఔత్సాహికులకు లక్ష రూపాయల ఆర్థిక సాయం అందిస్తే పుస్తకాలు, ప్రయాణం, కోచింగ్ వంటి అవసరాలకు ఉపయోగపడుతుందని రాష్ట్ర ప్రభుత్వం భావించి ఈ పథకాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. మొదటిసారి 140 మంది మెయిన్స్ కు ఎంపిక కాగా అందులో 20 మంది ఇంటర్వ్యూకు ఎంపికయ్యారని వివరించారు. వారికి రెండు దశల్లోనూ లక్ష రూపాయల ఆర్థిక సాయం అందించామని అన్నారు. గత సంవత్సరం 20 మంది ఇంటర్వ్యూ కు వెళ్లగా అందులో ఏడుగురు సివిల్ సర్వీసెస్ కు ఎంపిక కావడం అభినందనీయం అన్నారు. ఏడుగురికి సీఎం రేవంత్ రెడ్డి తో పాటు యావత్ క్యాబినెట్ శుభాకాంక్షలు తెలియజేస్తుందని అన్నారు. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఎక్కువమంది సుమారు 202 మంది మెయిన్స్ కు ఎంపిక కాగా అందులో 50 మంది ఇంటర్వ్యూకు ఎంపికయ్యారని తెలిపారు. గత సంవత్సరం 20 మంది ఇంటర్వ్యూకు ఎంపిక కాగా ఈసారి 50 మంది ఇంటర్వ్యూకు ఎంపిక కావడం అభినందనీయమని వచ్చేసారి ఈ సంఖ్య 100కు దాటి వెళ్లాలని అన్నారు. మెయిన్స్ కు ఎంపికైన 50 మందికి రొటీన్ గా చెక్కులు అందజేయవచ్చు కానీ వారి అభిప్రాయాలు తెలుసుకొని భవిష్యత్తులో మరింతగా ఈ పథకాన్ని తీర్చిదిద్దేందుకు వారి అభిప్రాయాలు



తెలుసుకోవాలనే ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఇంటరాక్షన్ కార్యక్రమం ఏర్పాటు చేశాం దీని ద్వారా ఎంతో మందికి ఇన్స్పిరేషన్ ఉంటుందని డిప్యూటీ సీఎం వివరించారు. ఇంటర్వ్యూకు వెళ్లే 50 మంది విజయం సాధించాలని వారు రాష్ట్రానికి ఎంపిక అయితే మంచిది, లేదంటే దేశంలో ఏ రాష్ట్రంలో సేవలు అందించిన వారు వారి తల్లిదండ్రులతో పాటు రాష్ట్రం పైన ప్రేమ చూపే అవకాశం ఉంటుందని వారి ఆలోచనలు రాష్ట్ర అభివృద్ధికి ఉపయోగపడతాయని భావిస్తున్నట్లు తెలిపారు. కోట్లాది మంది ప్రజలు చెల్లించిన పన్నుల నుంచి మీకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సాహకంగా లక్ష రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందిస్తుంది మీరు స్థిరపడిన తర్వాత మిమ్మలను పెంచి పోషించిన తల్లిదండ్రుల పట్ల ఎంత బాధ్యతగా ఉంటారో సమాజం పట్ల అంతే బాధ్యతగా ఉండాలని డిప్యూటీ సీఎం కోరారు. సివిల్ సర్వీసెస్ కు ఎంపికైన తర్వాత ఆఫీసులకు వెళ్లే ప్రతిరోజు మీ సంతకం లక్షలాది మంది జీవితాల్లో మార్పు తీసుకురావాలన్న ఆలోచనతో పనిచేయాలని డిప్యూటీ సీఎం కోరారు. మెయిన్స్ కు ఎంపికైన అభ్యర్థులు త్వరితగతిన కోచింగ్ సెంటర్లకు వెళ్లి మంచి శిక్షణ తీసుకోవాలని సమయం తక్కువగా ఉన్నందున అశ్రద్ధ చేయవద్దని తెలిపారు. ఇంటర్వ్యూ కు వెళ్లే సమయంలో ఢిల్లీలో ఎలాంటి ఇబ్బంది ఉన్న రాష్ట్ర ప్రభుత్వం పక్షాన సహాయం అందించేందుకు అక్కడ ప్రత్యేక ప్రతినిధులు ఉంటారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వంలోని సీనియర్ బ్యూరోక్రాట్లతో ఇంటర్వ్యూ బోర్డు ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ మేరకు చీఫ్ సెక్రటరీతో తాను చర్చించినట్లు వివరించారు. ఇంటర్వ్యూ కు వెళ్లే అభ్యర్థులు విజయం సాధించాలని రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు తెలియజేయాలని తనకు చెప్పారని డిప్యూటీ సీఎం వివరించారు. ఇంటర్వ్యూ కు వెళ్లే అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం యావత్తు మద్దతుగా ఉంటుందని విజయం సాధించి రావాలని కోరారు. సివిల్స్ ఇంటర్వ్యూలకు ఎంపికైన అభ్యర్థులకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని అభినందనలు తెలియజేశారు. ముందుగా సంస్థ సీఎండీ నూనావత్ బలరాం నాయక్ మాట్లాడుతూ పేద వర్గాల నుంచి కూడా అభ్యర్థులు సివిల్స్ పరీక్షల్లో విజేతలుగా నిలవాలి అనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన సివిల్స్ అభయహస్తం పథకానికి సింగరేణి సంస్థ తన సామాజిక బాధ్యత కార్యక్రమంలో భాగంగా సంపూర్ణ సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. మొదటి ఏడాది మంచి స్పందన లభించిందని, రెండో ఏడాది రెట్టింపు స్పందనతో పాటు ఎక్కువ సంఖ్యలో అభ్యర్థులు ఫైనల్స్ కు ఎంపికవడం అభినందనీయమన్నారు. ప్రిలిమ్స్ లో పాస్ అయిన వారితో పాటు ఫైనల్‌కు ఎంపికైన వారికి కూడా లక్ష రూపాయల చొప్పున ఆర్థిక ప్రోత్సాహకాన్ని అందించడంతో అభ్యర్థులు ఇతర సమస్యలపై దృష్టి మరల్చకుండా ఏకాగ్రతతో పరీక్షలకు సిద్ధమయ్యే అవకాశం ఏర్పడిందని, ఈసారి 50 మంది అభ్యర్థులు ఫైనల్ ఇంటర్వ్యూ లకు ఎంపిక అవడం దానికి ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయనతో పాటు సంస్థ డైరెక్టర్ (పర్సనల్) గౌతమ్ పొట్రు, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (కోల్ మూమెంట్)బదావత్ వెంకన్న జాదవ్ ఫైనల్ ఇంటర్వ్యూలకు ఏ విధంగా సంసిద్ధం కావాలనే అంశం పైన చక్కని సూచనలు చేశారు. అభ్యర్థుల సందేహాలను కూడా నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించేలా రూపొందించిన సింగరేణి బ్రాండ్ శాలువాను రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు భట్టి విక్రమార్క మల్లు ఆవిష్కరించారు. అలాగే సింగరేణి జ్ఞాపికను ఆయన ఆవిష్కరించారు. ఇకపై సింగరేణి అధికారిక కార్యక్రమాల్లో వీటిని ఉపయోగిస్తామని, తెలంగాణ రైజింగ్ కార్యక్రమాల సందర్భంగా సింగరేణి అభివృద్ధి, తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించాలన్న ఉద్దేశంతోనే వీటిని రూపొందించినట్లు సీఎండీ నూనావత్ బలరామ్ నాయక్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనరల్ మేనేజర్ (కో-ఆర్డినేషన్), మార్కెటింగ్ జీఎం తాడబోయిన శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# సంకల్పం ముందు అంగవైకల్యం అడ్డురాదు

**- జీఎంలు నరేంద్ర, కొలిపాక**

**సూర్య, సెంటినరీ కాలనీ**
సంకల్పం ముందు అంగవైకల్యం అడ్డురాదని రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర రావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావు లు అన్నారు. సింగరేణి రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో గురువారం సెంటినరీకాలనీలోని సీఈఆర్ క్లబ్ నందు అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని దివ్యాంగుల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకల్లో భాగంగా గోదావరిఖని మనో చైతన్య సంస్థ, పరిసర గ్రామాలు, పాఠశాలల నుంచి హాజరైన



దివ్యాంగులకు మ్యూజికల్ చైర్, త్రో బాల్ మొదలగు ఆటల పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకరరావు, అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియా జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వరరావు లు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. భగవంతుడు సృష్టించిన ప్రపంచంలో అందరు సమానమని, దివ్యాంగులను చిన్నచూపు చూడకూడదని అన్నారు. వివిధ క్రీడల్లో పాల్గొని గెలుపొందిన వారికి బహుమతులను అందజేశారు. అలాగే వేడుకల్లో పాల్గొన్న దివ్యాంగులందరికి కూడా జ్ఞాపికలను అందజేశారు. ఆ తర్వాత ఏర్పాటు చేసిన భోజన కార్యక్రమం లో భాగంగా దివ్యాంగులందరికి భోజన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం.రామచంద్ర రెడ్డి, ఏ.రామారావు, అధికారుల సంఘం అధ్యక్షుడు కోల శ్రీనివాస్, పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, గౌరవ కార్యదర్శి సాయి స్వరూప్, సీనియర్ పిఓ పి.రాజేశం, మనో చైతన్య సంస్థ ఇంచార్జ్ కృష్ణ కుమార్, నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 13న జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష

**సూర్య, చొప్పదండి**
జవహర్ నవోదయ విద్యాలయ, చొప్పదండి 6వ తరగతి ప్రవేశ పరీక్ష ఈ నెల 13న ఉదయం 11:30 గంటల నుండి మధ్యాహ్నం 1:30 గంటల వరకు ముందుగా నిర్ణయించిన ప్రకారం నిర్వహించబడుతుందని నవోదయ ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ కె.బ్రహ్మానంద రెడ్డి తెలిపారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా 34 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 6,892 మంది విద్యార్థులు హాజరవుతున్నారని ఆయన వెల్లడించారు.పరీక్ష రాయబోయే విద్యార్థులు తమ అడ్మిట్ కార్డులను తప్పనిసరిగా డౌన్లోడ్ చేసుకోవాలి అని తెలియజేశారు.అడ్మిట్ కార్డు డౌన్లోడ్ చేసిన తర్వాత అందులో పేర్కొన్న వివరాల్లో ఏవైనా పొరపాట్లు ఉన్నట్లయితే, అవి ఈ నెల 6వ తేదీ లోపు జవహర్ నవోదయ విద్యాలయం చొప్పదండిలో తప్పనిసరిగా సరిచేయించుకోవాలని తెలిపారు. విద్యార్థుల పుట్టిన తేది (డేట్ ఆఫ్ బర్త్), కులం, ప్రదేశ్/ప్రాంతం, ఫోటో, లింగం (జెండర్) వంటి వివరాలనే సరిచేయుటకు అవకాశం ఉంటుందని స్పష్టం చేశారు. అయితే భాష (లాంగ్వేజ్) మార్పుకునేందుకు అవకాశం లేదని తెలిపారు. మార్పులు చేయించుకోవలసిన వారు సంబంధిత ఆధార పత్రాలు (ప్రూఫ్స్) తీసుకుని పాఠశాలకు హాజరుకావాలని తెలియ చేశారు.

## తీగలగుట్టపల్లి 2వ డివిజన్‌లో సమస్యలపై అధికారుల పరిశీలన

**సూర్య, కరీంనగర్**



కరీంనగర్ నగరంలోని తీగలగుట్టపల్లి 2వ డివిజన్ (పాత 1వ డివిజన్)లో డ్రైనేజీ, రోడ్లలేమి వంటి సమస్యలను స్థానిక ప్రజలు డివిజన్ ఇంచార్జ్ కోలగాని అనిల్ దృష్టికి తీసుకురావడంతో, ఆయన మున్సిపల్ కమిషనర్ ప్రఫుల్ దేసాయి, సానిటరీ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ సుమన్ తదితర విభాగాధిపతులను సమాచారం ఇచ్చారు. తదనంతరం కమిషనర్ బృందంతో కలిసి చంద్రపురి కాలనీ, సరస్వతి నగర్, కెఆర్ కాలనీ ప్రాంతాలను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి త్వరితగతిన నిధులు కేటాయిస్తామని కమిషనర్ హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కోలగాని అనిల్ మున్సిపల్ అధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు వంశీ, శ్రీకాంత్, సాయి, వెంకటేష్, శ్రీను పాల్గొన్నారు.



## ఊటూరు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్‌లో చేరిక

**సూర్య, తిమ్మాపూర్**
మానకొండూర్ మండలం ఊటూరుకు చెందిన పలువురు బీఆర్ఎస్ నేతలు గురువారం ఎల్ఎండీ కాలనీలోని ప్రజాభవన్‌లో మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కండువాలు కప్పి వారికి ఆహ్వానం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన అభివృద్ధి దిశగా సాగుతున్నదని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతుదారులను గెలిపించాలని పిలుపునిచ్చారు. చేరిన వారిలో ఎనగందుల మల్లయ్య, బక్కయ్య, శంకర్, రాజు, అంజయ్య, సంధ్య, అనిల్, సాగర్ తదితరులు ఉన్నారు. కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు బొంగోని సునీల్ గౌడ్, నాయకులు గోపు శ్రీనివాస్ రెడ్డి, రేమిడి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ అభ్యర్థి వెలిశెట్టి కళ్యాణి-కిశోర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంసిఎంసి సహాయ కేంద్రాలను వినియోగించుకోవాలి

**- జిల్లా కలెక్టర్ బి సత్య ప్రసాద్**

**సూర్య, జగిత్యాల ప్రతినిధి**



జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికల జరుగుతున్న నేపథ్యంలో జిల్లా కలెక్టరేట్ లో మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, మీడియా సర్టిఫికేషన్ &మానిటరింగ్ కమిటీ సహాయ కేంద్రంను ఇప్పటికే ప్రారంభించామని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు. జగిత్యాల జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరిగే ప్రాంతాల్లో ఏవైనా సమస్యలుంటే ఎన్నికలకు సంబంధించిన సమాచారం కొరకు టోల్ ఫ్రీ నెంబర్ : 9666234383 ను సంప్రదించాలని తెలిపారు. 24ఙ7 సేవల కొరకు సంబంధిత సిబ్బంది అందుబాటులో ఉంటారని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తెలిపారు.

# జిల్లాలో చిత్తడి నెలలను గుర్తించాలి అధికారులకు ఆదేశం

**-జిల్లా కలెక్టర్**

**సూర్య, కామారెడ్డి జిల్లా ప్రతినిధి 25**

జిల్లాలో ఉన్న చిత్తడి నేలలు వెట్ ల్యాండ్స్ ను గుర్తించడం, భూసర్వే చేయించడం, డ్రాఫ్ట్ నోటిఫికేషన్ సిద్ధం చేయడం వంటి ముఖ్య అంశాల పై గురువారం జిల్లా కలెక్టర్ ఆద్వర్యం లో అటవీ శాఖ అధికారి నిఖిత మినీ కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్ డిపార్ట్‌మెంట్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం లో

**వెట్లాండ్ గుర్తింపు:**
జిల్లాలోని అన్ని మండలాల్లో ఉన్న సహజ, కృత్రిమ చెరువులు, కుంటలు, జలాశయాలు మొదలైన ప్రాంతాలను చిత్తడి నేలలు ప్రమాణాల ప్రకారం గుర్తించేందుకు సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**ఫీల్డ్ సర్వే:**
రెవెన్యూ, అరణ్య, నీటిపారుదల, ఫిషరీస్ శాఖల సంయుక్త బృందం ద్వారా స్థల పరిశీలన ఫీల్డ్



వెరిఫికేషన్ త్వరితగతిన పూర్తి చేయాలని నిర్ణయించారు.

**డేటా సమీకరణ మరియు మ్యాపింగ్:**
ప్రతి చిత్తడి నేలలు సంబంధించిన సరిహద్దులు ఎఫ్ ఎల్ టి భూమి రికార్డులు, జీవవైవిధ్యం, నీటి ప్రవాహ మార్గాలు వంటి వివరాలను రూపొందించి జీ ఐ ఎస్ మ్యాపింగ్ చేయాలని నిర్ణయం తీసుకున్నారు.

**డ్రాఫ్ట్ నోటిఫికేషన్ తయారీ:**
సర్వే వివరాల ఆధారంగా జిల్లా స్థాయిలో చిత్తడి నేలలకు సంబంధించిన డ్రాఫ్ట్ నోటిఫికేషన్ సిద్ధం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలని అధికారులు సూచించారు.

**చిత్తడి నేలలు సంరక్షణ చర్యలు:**
చిత్తడి నేలలు ప్రాంతాల్లో అనధికార నిర్మాణాలు, చెత్త పారవేయడం, కాలువ మూసివేత, సిల్టింగ్, వ్యర్థ జలాల ప్రవాహం మొదలైన కార్యకలాపాలు పూర్తిగా నిషేధించాలని నిర్ణయించారు.

**శాఖల సమన్వయం:**
అన్ని శాఖలు పారదర్శకంగా, సమయపాలన తో డేటా అందించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ తెలిపారు చిత్తడి నేలలు మన పర్యావరణ సమతుల్యతకు కీలకం. వాటి రక్షణ, పునరుద్ధరణ ప్రతి శాఖ బాధ్యత. జిల్లా స్థాయిలో వెట్లాండ్లను శాస్త్రీయంగా డాక్యుమెంట్ చేయడం అత్యవసరం" అని కలెక్టర్ పేర్కొన్నారు
ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ లు విక్టర్, మదన్ మోహన్, fdo రామకృష్ణ, సునీత , ఆటవి క్షేత్ర అధికారులు రమేష్, హబీబుద్దీన్ తదితరులు i rrigation (ఏరువులు) శాఖ, ఫిషరీస్ శాఖ, రెవెన్యూ శాఖ, ఇతర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ నిర్వహణ తీరుతెన్నులను నిశితంగా పరిశీలన జరపాలి

**- మైక్రో అబ్జర్వర్ల శిక్షణ తరగతుల్లో కలెక్టర్ - కీలక సూచనలు చేసిన జనరల్ అబ్జర్వర్**

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఎన్నికలలో కీలకమైన ఓటింగ్ ప్రక్రియకు సంబంధించిన ప్రతి అంశాన్ని నిశితంగా పరిశీలన జరపాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలు తు.చ తప్పకుండా అమలయ్యేలా, ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికల ప్రక్రియ జరిగేలా సమర్ధవంతంగా విధులు నిర్వర్తించాలని హితవు పలికారు. గ్రామ పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రక్రియను సూక్ష్మ స్థాయిలో పరిశీలన జరిపేందుకు వీలుగా నియమించబడిన మైక్రో అబ్జర్వర్లకు గురువారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎన్నికల సాధారణ పరిశీలకులు జీ.వీ.శ్యాంప్రసాద్ లాల్ శిక్షణ కార్యక్రమానికి విచ్చేసి మైక్రో అబ్జర్వర్లకు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సూక్ష్మ పరిశీలకుల ర్యాండమైజేషన్ ప్రక్రియను అనుసరిస్తూ మైక్రో అబ్జర్వర్లకు ఆయా ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాలలో పరిశీలన బాధ్యతలు కేటాయించడం జరుగుతుందన్నారు. మైక్రో అబ్జర్వర్లు పోలింగ్ కు సంబంధించిన ప్రతి అంశంపై స్పష్టమైన అవగాహన ఏర్పర్చుకోవాలని, అప్పుడే పోలింగ్ తీరుతెన్నులను నిశితంగా పరిశీలించగల్గుతారని అన్నారు. ముఖ్యంగా పోలింగ్ కు ముందు రోజు




ఉదయం 7.00 గంటల సమయానికే డిస్ట్రిబ్యూషన్ సెంటర్ కు చేరుకొని పోలింగ్ సిబ్బందికి అందించే సామాగ్రి సక్రమంగా అందినదా లేదా అన్నది పరిశీలించాలని, అనంతరం పోలింగ్ సిబ్బందితో కలిసి పోలింగ్ స్టేషన్లకు చేరుకోవాలని సూచించారు. పోలింగ్ ప్రక్రియ నిబంధనలకు అనుగుణంగా, పూర్తి పారదర్శకంగా జరుగుతోందా లేదా అన్నది నిశిత పరిశీలన చేయాలని, గమనించిన అంశాలను జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేవా అన్నది గమనించాలని, సీక్రెట్ పోలింగ్ కంపార్ట్మెంట్ సరిగానే ఏర్పాటు చేశారా అన్నది పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర అధికారులు నిర్వర్తిసున్న విధులను గమనించాలని, టెండర్, ఛాలెంజ్ ఓటింగ్ లు జరిగితే వాటి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. అయితే పోలింగ్ ప్రక్రియ తీరుతెన్నులను పరిశీలించడం వరకే మైక్రో అబ్జర్వర్ల బాధ్యత అని, ఎక్కడ కూడా పోలింగ్ విధుల్లో జోక్యం చేసుకోకూడదని కలెక్టర్ హితవు పలికారు. పోలింగ్ ప్రారంభమైనప్పటి నుండి పూర్తయ్యేంత వరకు అన్ని అంశాలను గమనిస్తూ, ఎప్పటికప్పుడు వాటిని జనరల్ అబ్జర్వర్ దృష్టికి తీసుకెళ్లాలని, ఓటింగ్ గోప్యతను కాపాడే విధంగా మైకో అబ్జర్వర్లు బాధ్యతాయుతంగా పని చేయాలని సూచించారు. సమస్యాత్మక కేంద్రాలలో మరింత ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, పోలింగ్ కేంద్రం బయట, పరిసర ప్రాంతాల్లోనూ జరిగే అంశాలను గమనిస్తూ జాగరూకతతో వ్యవహరించాలని అన్నారు. ఓటు వేసేందుకు వచ్చిన ఓటర్లను అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు ప్రభావితం చేయకుండా నిఘా ఉంచాలని, ఎన్నికల సంఘం గుర్తింపు కార్డులు కలిగిన వారు, ఎన్నికల విధులు నిర్వర్తిస్తున్న వారు మినహా, ఇతరులెవరిని పోలింగ్ కేంద్రాల్లోకి వెళ్లేందుకు అనుమతి లేదన్నారు. కరదీపిక లోని అంశాలను పూర్తి స్థాయిలో ఆకళింపు చేసుకుని తదనుగుణంగా విధులు నిర్వహించాలని మైక్రో అబ్జర్వర్లకు సూచించారు. శిక్షణ తరగతుల్లో అదనపు కలెక్టర్ అంకిత్, లీడ్ బ్యాంక్ జిల్లా మేనేజర్ సునీల్, మాస్టర్ ట్రైనర్లు, మైక్రో అబ్జర్వర్లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

# నాగిరెడ్డిపేట ఎంపీడీవో , ఎంపీవో లపై సస్పెన్షన్ వేటు

**- ఉన్నత అధికారులకు నామినేషన్ వివరాలు అందించడంలో నిర్లక్ష్యం - నామినేషన్ల నివేదికలో వ్యత్యాసం**

**సూర్య, నాగిరెడ్డి పేట్,**

గ్రామ పంచాయతీల ఎన్నికల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించారనే కారణంగా నాగిరెడ్డిపేట ఎంపీడీవో లలిత కుమారిని, ఎంపీవో ప్రభాకర్ చారి, లను సస్పెన్షన్ చేస్తూ బుధవారం రాత్రి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి అశీష్ సంగ్వాన్ ఉత్తర్వులు జారీ చేశారు.గ్రామ పంచాయతీల ఎన్నికల్లో నామినేషన్ లు వేసిన సర్పంచ్ ,వార్డు సభ్యుల నామినేషన్ల వివరాలను జిల్లా అధికారులకు అందించిన నివేదికలో వ్యత్యాసం వచ్చింది. దీంతో నామినేషన్ల సరైన వివరాల కోసం జిల్లా అధికారులు ఎంపీడీవో, ఎంపీవోలను ఫోన్ ద్వారా సంప్రదించే ప్రయత్నం చేయగా వారు అందుబాటులో లేకపోయారు. దీంతో జిల్లా ఉన్నతాధికా రుల ఆదేశాల మేరకు





ఎల్లారెడ్డి డీఎల్పీవో సురేందర్ మంగళవారం అర్ధరాత్రి సమయంలో నాగిరెడ్డిపేట ఎంపీడీవో కార్యాలయానికి చేరుకున్నారు. ఆ సమయంలో స్థానిక ఎంపీడీవో లలిత కుమారి,ఎంపీవో ప్రభాకర్ చారి, లు ఇద్దరూ కార్యాలయంలో లేకపోవడం, స్థానికంగా వారు అందుబాటులో లేకపోవడంతో డీఎల్పీవో సురేందర్ ఎంపీడీవో కార్యాలయ సిబ్బందితో నామినేషన్ పత్రాలను పరిశీలించి వాటిని సరిచేసి నామినేషన్ పత్రాలలో ఉన్న వ్యత్యాసాన్ని సరి చేసి జిల్లా అధికారులకు సరైన నివేదికను సమర్పించారు. స్థానిక ఎన్నికల సమయంలో స్థానికంగా ఉండకపోవడంతో పాటు ఎన్నికల విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించడం పట్ల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థ సింహా రెడ్డి, విచారణ జరిపి ఉన్నతాధికారులకు నివేదిక అందజేశారు. దీంతో మండలానికి చెందిన ఇద్దరు అధికారులు ఎంపీడీవో, ఎంపీవోలను సస్పెన్షన్ చేస్తూ కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. ఎన్నికలవేళ మండలానికి చెందిన ఇద్దరు అధికారులు సస్పెన్షన్ వేటుకు గురి కావడం మండలంలో తీవ్ర చర్చ నీయాంశమైంది.

# పోలింగ్ కేంద్రాల వద్ద ప్రతిష్ట భద్రత ఏర్పాటు

**-పోలీస్ కమిషనర్ సిపి గౌస్ ఆలం - పాత నేరస్తులు బైండోవర్**

**సూర్య, వీణవంక**



మూడో విడత జరిగే గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోలీస్ యంత్రాంగం సిద్ధంగా ఉందని పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం తెలిపారు. గురువారం వీణవంక మండలం చల్లూరు, కోర్కల్, వీణవంక, వల్భాపూర్ గ్రామాల్లో ఎన్నికల ప్రణాళిక పై కేంద్రాలను సందర్శించారు. అనంతరం సిపి మాట్లాడుతూ తుది డ్రాప్ బందోబస్తు ప్రణాళిక సిద్ధం చేశామని, గతంలో జరిగిన సంఘటన ఆధారంగా మొత్తం కేంద్రాలను పరిశీలించి పకడ్బందీగా బందోబస్తు ఏర్పాటు చేస్తామని అన్నారు. ఎవరైనా శాంతి పద్ధతులకు వివాదం కల్పిస్తే కఠినమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నేరస్తులు 20, రౌడీషీటర్లు 22, బెల్ట్ షాప్ యజమానులు 60 మందిని బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు. భౌతిక దాడులకు పాల్పడితే చర్య తప్పదని తెలిపారు. కావున స్థానిక సంస్థ ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణంలో జరిపి పోలీసులకు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి మాధవి, జమ్మికుంట రూరల్ సిఐ లక్ష్మీనారాయణ, వీణవంక ఎస్ఐ ఆవుల తిరుపతి, సిబ్బంది పాల్గొన్నారు.



## హుజురాబాద్‌లో సర్పంచికి 41 నామినేషన్లు

**సూర్య, హుజూరాబాద్ రూరల్.**

స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా రెండవ రోజు హుజురాబాద్ మండలంలో సర్పంచి పదవి కోసం 41 వార్డు సభ్యుల పదవి కోసం 157 నామినేషన్లు దాఖలైనట్లు హుజురాబాద్ ఎంపీడీవో, జిల్లా సహాయ ఎన్నికల అధికారి తూర్పాటి సునిత తెలిపారు. మొదటిరోజు సర్పంచి కోసం 26 వార్డు సభ్యులకు కోసం 73 దాఖలయ్యాయని అన్నారు. కాగా మండలంలో మొత్తం 20 గ్రామాలు ఉండగా 19 గ్రామాలలో సర్పంచ్ పదవి కోసం నామినేషన్లు రాగా కేవలం జూపాక గ్రామంలో నేటి వరకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని అన్నారు.

## నోడల్ అధికారులు సమన్వయంతో ఎన్నికల విధులను నిర్వహించాలి

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఎన్నికల విధులు కేటాయించిన నోడల్ అధికారులు పూర్తి అవగాహనతో, సమన్వయంతో పనిచేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి.రాజ గౌడ్, అధికారులను ఆదేశించారు. గురువారం ఐ.డి.ఓ.సి.లోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు జి. రమేష్ జిల్లా నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు.జిల్లాలో గ్రామ పంచాయతీ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు ఆయా విభాగాలకు చెందిన నోడల్ అధికారులకు తగు సూచనలు చేస్తూ, సమన్వయంతో విధుల నిర్వహణ చేపట్టాల్సిన బాధ్యతాయుత పనులను తెలియజేశారు. జిల్లా నోడల్ అధికారులు ఎన్నికల విధులను పారదర్శకంగా, జవాబు దారితనంతో మరియు అంకితభావంతో పనిచేయాలన్నారు. అలాగే మొదటి విడత ఎన్నికలు జరిగే 7 మండలాల ఎంపిడివోలకు ఎన్నికల పట్ల బాధ్యతాయుతంగా ఉండాలని, పోలింగ్ కేంద్రాల వద్ద తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిపివో రఘువరన్, జిల్లా నోడల్ అధికారులు, ఎంపిడివోలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

**-స్కానింగ్ సెంటర్లు తనిఖీ చేసిన డిప్యూటీ డీ ఏం హెచ్ ఓ**

**సూర్య జగిత్యాల అర్బన్**

గర్భస్థ శిశు లింగ నిర్ధారణ నిషేధిత చట్టం 1994 ప్రకారం లింగ నిర్ధారణ చేసి పుట్టే పసి పాప ఆడపిల్ల నా మగ పిల్ల వాడా అని చెప్పడం చట్ట రీత్యా నేరమని మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ ఎం జైపాల్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయ న పలు స్కానింగ్ సెంటర్లను, ఆసుపత్రులను తనిఖీ చేశారు.